కర్నూలు | నంద్యాల
వార్త
2 మార్చి 2026 సోమవారం పేజీలు 4

# శ్రీశైలక్షేత్రంలో.. భక్తుల రద్ది..!



**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి01, ప్రభాతవార్త**

శ్రీశైల మహాపుణ్యక్షేత్రం ఆదివారంనాడు భక్తులతో కిక్కిరిసిపోయింది. ఆలయ క్యూలైన్లన్నీ నిండిపోయాయి. భక్తులు పెద్ద సంఖ్యాలో శ్రీశైలం తరలివచ్చారు. ఈక్రమంలోనే శ్రీశైలం రహాదారులన్ని వాహనాలతో నిండుకున్నాయి. అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కొరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు. ఈక్రమం లోనే ఆలయ క్యూలైన్‌లన్నీ నిండిపోవడంతో మల్లన్న దర్శనం అలస్యంగా సాగుతుంది. మల్లన్న దర్శనబాగ్యం కొరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవ స్థానం కార్యనిర్వహా ణాధికారి యం.శ్రీనివాస రావు ఏర్పాట్లపై అదికారులను ఎప్పటికప్పుడు అడిగితెలు సుకుంటు సిబ్బందికి తగు సూచనలు చేయడం జరుగుతుంది.

## పాదయాత్ర బృందాలతో..
# రెండవ సమావేశం



**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి01, ప్రభాతవార్త :** శ్రీశైల మహాపుణ్యక్షేత్రంలో ఉగాది మహోత్సవాలు ఈనెల 16వ తేది నుండి 20 వ తేది వరకు జరగనున్న నేపధ్యాంలో కర్ణాటక-మహారాష్ట్ర పాదయాత్ర భక్త బృందాలతో మరియు స్వచ్ఛంద సేవా సంస్థల భక్త బృందాలతో రెండవ విడత సమన్వయ సమావేశం ఆదివారంనాడు దేవస్థానం పరిపాలన భవనంలో నిర్వహించడం జరిగిందని ఆలయ ఈఓ యం.శ్రీనివాస రావు, ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు పి.రమేష్‌నాయుడు తెలిపారు. మొదటి విడతగా సమావేశం ఫిబ్రవరి 25 వ తేదిన కర్ణాటక రాష్ట్రములోని బాగల్‌కోట్ జిల్లా తాలుకా కేంద్రమైన తేర్‌దాళ్‌లోని అల్లమప్రభు దేవస్థానంలో సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో 63 భక్తబృందాలు, పాదయాత్ర భక్త బృందాలు, స్వచ్ఛందసేవా సంస్థల ప్రతినిధులు పాల్గోనడం జరిగిందని వివరించారు. అదే విధంగా అక్కడ జరిపిన ధర్మరథయాత్ర మరియు కల్యాణోత్సవానికి కర్ణాటక మరియు మహారాష్ట్ర భక్త బృందాలు ఎంతగానో సహకరించాయని చెబుతూ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఉత్సవాల రోజులలో శ్రీస్వామివారి స్పర్శదర్శనానికి అవకాశం ఉండదని మాట్లడుతూ ఈ విషయములో భక్త బృందాల ప్రతినిధులు భక్తులలో అవగాహన కల్పించలన్నారు. ఈ నెల 06వ తేది నుండి 15వ తేది వరకు 10 రోజులపాటు 4 విడతలగా స్పర్శదర్శనానికి అవకాశం కల్పించబడుతుందన్నారు. ఒక్కోక్క విడతలో 1500 టికేట్లు ఇవ్వడం జరుగు తుందని, గతంలో వలనే ఈ స్పర్శదర్శనానికి రూ.500/-లు రుసుముగా నిర్ణయించడం జరిగింద న్నారు. భక్తులందరికి సేదతీరేందుకు చలువ పందిళ్లు, మంచినీరు, అల్పాహారం, క్షేత్రపరిదిలో పలు చోట్ల వైద్యశిబిరాలు, వైధ్యసేవలు అందించడం జరగుతుందన్నారు. భక్తులందరు దేవస్థానంకు సహకరించాలని వారు కోరారు.



# మధ్యతరగతిపై.. కూటమి కబ్జా పంజా..!





- అన్ క్లైమ్ డ్ భూములపై కూటమినేతల కన్ను
- అప్రూవల్ లేఔట్లకు కొత్త మ్యూటేషన్
- 90 కోట్లు విలువ చేసే భూమి సర్వేనెంబర్ 162-1, 162-2
- తాజాగా 1928 నాటి డాక్యుమెంట్‌తో మోసం
- అధికార ప్రజా ప్రతినిధికి రూ.లక్షలు,
- రూ.కోట్లు చేతులు తడిపినట్టు చర్చ...
- ఆదోని తాసిల్దార్ కార్యాలయానికి లక్షల్లో ప్యాకేజీ..?
- కూటమి ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు.

**ప్రభుత్వ భూములు.. వక్ఫ్ భూములు.. దేవుని మాన్యాలు కబ్జా చేయడం అయిపోయింది. ఇప్పుడు కొత్తగా ఆదోనిలో కొత్త ట్రెండ్ ప్రారంభమైంది. అదేంటో అనుకుంటున్నారా అనుమతులు.. యజమానులు ఉన్నా.. భూములను కబ్జా చేయడం ప్రారంభమైంది. అందుకు రాజకీయ నాయకుల అండదండలు పుష్కలమే.. అది కూడా చిన్నచితకా స్థలాలు కాదు.. గతంలో అప్రూవ్డ్ లే అవుట్ అయిన వెంచర్నే తప్పుడు పేర్లు కాజేశారు... ఇందులో కూటమి నేత అండదండలతో ప్రభుత్వ రికార్డులలో మార్పులు చేశారు. దీంతో ఒకరు ఇద్దరు కాదు ఆ వెంచర్లో ప్లాట్లు కొన్న పలువురు మధ్యతరగతి వారు నష్టపోయే ప్రమాదం ఉంది.**

**ఆదోని క్రైం మార్చ్ 1, ప్రభాతవార్త :** ఆదోని మండలం పరిధిలో మండిగిరి అక్రమ రికార్డులతో భూములు కాజేయడం చాలా కాలంగా జరుగుతూనే ఉంది. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో రికార్డుల తారుమారుతో ఎన్నో అవినీతి కార్యక్రమాలు జరిగాయి. తాజాగా ఎమ్మిగనూరు రోడ్లో మున్సిపల్ పరిధిలో ఉన్న ఒక వెంచర్ను పూర్తిగా కబ్జా చేశారు.



వెంచర్ అంటే ఒకటి రెండు కాదు 200 ప్లాట్లు ఉన్న వెంచర్ను పూర్తిగా రికార్డుల మేరకు కబ్జా చేసేసుకున్నారు. ఇందుకు సంబంధించి ఓ కూటమినేత అండదండలతో కొందరు రికార్డులో మార్పులు చేయించారు. అందుకు కావలసిన పూర్తిస్థాయి లింకు డాక్యుమెంట్లు గాని..

• వివరాలు 2లో

## ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తు పారిశుద్ధ్య మెరుగుదల
### - మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల, మార్చి 1, ప్రభాతవార్త ప్రతినిధిః** పట్టణ ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తు పారిశుద్ధ్య మెరుగుదలకు మరియు పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా పచ్చదనంతో కళకళలాడేలా తీర్చిదిద్దే లక్ష్యంతో నంద్యాల మున్సిపాలిటి ముందడుగు వేసి 15వ ఆర్థికసంఘం గ్రాంట్ ద్వారా పారిశుద్ధ్య నిర్వహణ కోసం రెండు నూతన ట్రాక్టర్‌లను మంత్రి ఎన్ఎండి ఫరూక్ శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఈ నూతన వాహనాలు పట్టణంలోని చెత్త సేకరణ మరియు మొక్కల పెంపకానికి ఎంతో దోహదపడతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, మున్సిపల్ కమిషనర్ శేషన్న, అధికారులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కెసి కెనాల్‌లో..
# యువకుడు గల్లంతు



**బండిఆత్మకూరు, మార్చి 1, ప్రభాతవార్త.ః** బండిఆత్మకూరు మండలపరిధిలో శింగవరం గ్రామం వద్ద కెసి కెనాల్ వద్ద ప్రమాదవశాత్తు ప్రకాశం జిల్లాకు చెందిన యువకుడు గల్లంతు అయ్యారు. పోలీసుల వివరాల మేరకు హైదరాబాద్, ప్రకాశం జిల్లాలకు చెందిన దాదాపు 20 మంది పల్లె సృజన కార్యక్రమం పేరుతో యాత్ర చేస్తున్నారు. ఈమేరకు శనివారం రాత్రి సింగవరం గ్రామంలో యాత్ర ముగించుకొని పంట పొలాలను పరిశీలిస్తు ఆదివారం సుమారు 11 గంటల సమయంలో కెసికెనాల్ కట్టవద్దకు చేరుకున్నారు. అయితే అందులో హేమంత్ (17) అనే యువకుడు ప్రమాదవశాత్తు కెసికెనాల్‌లో పడి ప్రవాహంలో కొట్టుకుపోయాడు, కెసికెనాల్ నీటి ప్రవాహం దాదాపు 10 అడుగుల మేర ప్రవహిస్తుంది. మృతుడు హేమంత్ శివరాంపురం గ్రామం తాళ్లూరు మండలం ప్రకాశం జిల్లాకు చెందిన వ్యక్తి. ఏదో మంచికోసం వస్తే ప్రాణాలు పొగొట్టుకునే పరిస్థితి ఏర్పడింది. సమాచారం తెలసుకున్న బండిఆత్మకూరు ఎస్ఐ జగన్‌మోహన్ కెసి కెనాల్ అధికారులతో మాట్లాడి నీటి ప్రవహాని తగ్గించి తమ సిబ్బందితో సాయంత్రం 6 గంటల వరకు గాలింపు చేపట్టారు. రాత్రికావడంతో గాలింపుచేయడానికి వీలులేక ఉదయం గాలింపుచేస్తామని తెలిపారు.

## జిల్లాలో వేసవి తాగునీటి సమస్య తలెత్తకుండా..
# తగు చర్యలు తీసుకోవాలి



**కర్నూలు మున్సిపల్, మార్చి 1, ప్రభాతవార్త.ః** ఉమ్మడి కర్నూలు జిల్లాలో వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధికారులను అదేశించారు. ఆదివారం జిల్లా పరిషత్ సమావేశ భవనంలో జడ్పీ చైర్మన్ నల్లబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గ్రామీణ నీటి సరఫరా, విద్య, ప్రజా పంపిణి వ్యవస్థ అంశాలపై సమావేశంలో చర్చ జరిగింది. ఈసందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ వేసవిలో తాగునీటి సమస్య లేకుండా హ్యాండ్ పంపులను వినియోగంలోకి తీసుకురావాలన్నారు. 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులతో అవసరమైన మేటీరియల్ కొనుగోలు చేతిపంపుతలను సిద్ధం చేయాలని చైర్మన్ అధికారులను అదేశించారు. ఫ్లోరైడ్ సమస్యను నివారించడం తాగునీటి వనరులు లేని గ్రామాలకు నీరు అందించడమే సుజల ప్లాంట్ల ముఖ్యఉద్దేశమని కోడుమూరు, తుగ్గలి, కృష్ణగిరి, వెల్దుర్తి, కౌతాలం, నందరవ, హోలగుంద, నందికోట్కూరు మండలాల్లో మదర్‌ప్లాంట్లు ఏర్పాటుచేసి నీటిని సరఫరా చేయాలని కోట్లాది రూపాయలు ఖర్చుచేశారన్నారు. అయితే ప్రస్తుతం వీటి నిర్వహణ సరిగా లేదని వీటిని పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కర్నూలు, నంద్యాల జిల్లాలో 10వ తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించేవిధంగా కృషిచేయాలని విద్యాశాఖాధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ఏ సిరి మాట్లాడుతూ జిల్లాలో వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. సమ్మర్ సోట్రేజ్ ట్యాంకులకు జనవరి 10 వరకు తుంగభద్ర నీటిని విడుదల చేయడం జరిగిందని ప్రస్తుతం 70 శాతం నీటితో నిండి ఉన్నాయని కలెక్టర్ సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి మాట్లాడుతూ పాణ్యం మండల తంబరాజుపల్లెలో పైపులైన్ పనుల కోసం జిల్లా పరిషత్ నిధుల నుండి రూ.4 లక్షలు మంజూరు చేయాలని కోరామని ఇప్పటి వరకు నిధులు మంజూరు చేయలేదన్నారు. వేసవికాలం దృష్ట్యా ఇప్పుడైనా స్పందించి నిధులు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప మాట్లాడుతూ గత సమావేశంలో కోరిన విధంగా ఆదోని మండలం చిన్నహరివనం గ్రామంలో పైపులైన్ పనుల కోసం రూ.80 లక్షలు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం పైపులైన్ పనులు పూర్తి అయ్యాయని నిన్నటి నుండి గ్రామానికి నీటి సరఫరా కూడ ప్రారంభమయిందన్నారు. సమావేశంలో బొందిళ్ల కార్పొరేషన్ చైర్మన్ విక్రంసింగ్, జిల్లా పరిషత్ సీఈవో నాసరరెడ్డి, కర్నూలు నంద్యాల జిల్లాల జడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అభ్యాగులకు అండగా..
# తెలుగుదేశం ప్రభుత్వం
### - మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి



**నంద్యాల, మార్చి 1, ప్రభాతవార్త ప్రతినిధిః** విధి వక్రీకరించి ప్రమాదవశాత్తు మృతిచెందిన తెలుగుదేశం కార్యకర్తల కుటుంబాలు రోడ్డున పడకుండా వారికి అండగా తెలుగుదేశం ప్రభుత్వం నిలుస్తుందని రాష్ట్ర రోడ్డు, భవనా శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు. ప్రమాదవశాత్తు ఇటీవల మరణించిన ఇద్దరు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాలకు ప్రమాద భీమా పథకం కింద రూ.5 లక్షల చొప్పున చెక్కులను మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈసందర్భంగా బాధిత కుటుంబాలకు మంత్రి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి ధైర్యం చెప్పారు. తెలుగుదేశం ప్రాథమిక సభ్యత్వం తీసుకున్న ప్రతికార్యకర్తకు కష్టకాలంలో పార్టీ ప్రమాద భీమా రూపంలో అండగా నిలుస్తుందని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువత నేత నారా లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ప్రమాద భీమా కింద తమ కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థికసాయం అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రి నారా లోకేష్‌కు, మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డికి లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం మరియు పార్టీ తరుపున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి భరోసా ఇచ్చారు.

# మాజీ సైనికుల కుటుంబాలకు అండగా ఉంటాం: మంత్రి టీ.జీ. భరత్




**కర్నూలు హాస్పిటల్ మార్చ్ 1 ప్రభాతవార్త :** కర్నూలు నగరంలోని ఎస్.ఏ.పీ శిబిరంలో ఉన్న టీజీ లక్ష్మీ వెంకటేష్ కళ్యాణ మండపంలో నిర్వహించిన మాజీ సైనికుల మహాసభలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీ.జీ. భరత్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యుడు బస్తిపాటి నాగరాజు, సైన్యాధికారి అజయ్ మిశ్రా, వాయుసేనాధికారి సుభానీ, సైనికాధికారి ఇమామ్ సయ్యద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి టీ.జీ. భరత్ మాట్లాడుతూ దేశ ప్రజలు ప్రశాంతంగా జీవించడానికి సరిహద్దుల్లో కాపలా కాస్తున్న సైనికుల త్యాగమే కారణమన్నారు. దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టే సైనికుల సేవలు అమూల్యమని పేర్కొన్నారు. మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తాను కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. అవసరమైతే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానన్నారు. విరమణ పొందిన సైనికులకు మంచి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. కర్నూలు జిల్లా అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఓర్వకల్లు పారిశ్రామిక వాడలో అనేక పరిశ్రమలు స్థాపనకు ముందుకొస్తున్నాయని వెల్లడించారు. ప్రపంచంలో రెండవ అతిపెద్ద పానీయాల తయారీ కర్మాగారాన్ని రిలయన్స్ ఇండస్ట్రీస్ ఓర్వకల్లులో ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. ఈ కర్మాగారం ప్రారంభోత్సవానికి సంస్థ అధినేత ముకేశ్ అంబానీ రానున్నారని చెప్పారు. రిలయన్స్ సంస్థ ద్వారా సుమారు నాలుగు వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి వివరించారు. యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓర్వకల్లుకు రూ.50 వేల కోట్ల పెట్టుబడులు తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని మంత్రి టీ.జీ. భరత్ వెల్లడించారు.



# ఉపాధి కల్పించండి.. మహాప్రభో..!

- జాబ్‌కార్డు ఉన్నా ఉపాధి నిల్....
- ఉపాధి లేక వలసలకు సిద్ధమైన మండల ప్రజలు
- పట్టించుకోని ఉపాధి హామీ పథకం అధికారులు

**మద్దికెర, మార్చి 01, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరలో జీ రాంజీ కింద ఉపాధి పనులు కల్పించి ఆదుకోవాలని (ఎన్ఆర్ ఈజీఎస్) పథకం కింద లబ్ధి పొందుతున్న వారు గత కొంతకాలంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్చి నెల మొదలైన తరుణంలో ఇప్పటికి కూడా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో ఉపాధి కూలీలు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో వివిధ మండలాల్లో ఇప్పటికే పనులు ప్రారంభమైనప్పటికీ మండలకేంద్రమైన మద్దికెరలో పనులు ప్రారంభించకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై ఏపీఓ నర్సిరెడ్డిని వివరణ కోరగా.... త్వరలోనే జాబ్‌కార్డు కలిగిన ప్రతిఒక్కరికీ ఉపాధి పనులు కల్పిస్తామని, వలసలు వెళ్లొద్దని సూచించారు.



# చూడముచ్చటగా శ్రీప్రహ్లాద వరదస్వామి అమృతవల్లి అమ్మవార్ల కళ్యాణోత్సవం

– పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ, మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి



**ఆళ్లగడ్డ, మార్చి 1, ప్రభాతవార్త :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన దిగువ అహోబిలంలో అహోబిల మఠం 46వ పీఠాధిపతి శ్రీరంగనాథ యతీంద్ర మహాదేశికన్ సమక్షంలో శ్రీలక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలువైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా 9వ రోజు అయిన ఆదివారం దిగువ అహోబిలంలో చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రామానుజన్ ఆధ్వర్యంలో శ్రీప్రహ్లాదవరదస్వామి అమృతవల్లి అమ్మవార్ల కళ్యాణోత్సవం చూడముచ్చటగా జరిగింది. ఉదయాన్నే ఉత్సవమూర్తులైన శ్రీప్రహ్లాదవరదస్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్లతో పాటు అమృతవల్లి అమ్మవారికి కూడ కళ్యాణస్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ మూర్తులనై శ్రీప్రహ్లాదవరదస్వామి అమృతవల్లి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి ఆలయం నుండి ఊరేగింపుగా కళ్యాణమండపం వరకు ఊరేగించారు. ఈఊరేగింపులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నృత్యాలు భాజభజంత్రిల మంగళ వాయిద్యాల నడుమ కళ్యాణమండపం చేరుకున్నారు. అక్కడ అర్చకులు నిర్వహించిన ఎదుర్కోళ్ళ కార్యక్రమం చూపరులను ఆకట్టుకుంది. మండపం వద్దకు చేరుకున్న స్వామి అమ్మవార్లను కళ్యాణమండపంలో ఆశీనులను చేసి అహోబిల మఠం 46వ పీఠాధిపతి శ్రీరంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామి సమక్షంలో కళ్యాణం తంతు నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానాల ఆధ్వర్యంలో స్వామివారి తరుపున అధికారులు, అర్చకులు పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం వేలాది మంది భక్తులు తిలకిస్తుండగా పీఠాధిపతి





సమక్షంలో మాంగళ్యధారణ తంతు జరిగింది. చివరగా స్వామిఎ అమ్మవార్ల పేరిట అర్చకులు ముత్యాల తంబ్రాలు స్వామి అమ్మవారి చెంతన పోశారు. కళ్యాణ తంతు తిలకించేందుకు సుదూర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ, నంద్యాల మాజీ పార్లమెంటు సభ్యులు గంగుల ప్రతాపరెడ్డి, యువ నాయకులు గంగుల ఫణికృష్ణారెడ్డి, గంగుల భరత్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## కైరుప్పల సర్పంచ్ తిమ్మక్క మృతి



**ఆస్పరి, మార్చి 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కైరుప్పల గ్రామ సర్పంచ్ కాసారం తిమ్మక్క (80) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు.. 2021 లో గ్రామ సర్పంచ్ గా ఎన్నికై గ్రామ అభివృద్ధి కోసం కుమారుడు వీరభద్రి తో కలిసి విశేషంగా కృషిచేశారు. తిమ్మక్క సర్పంచ్ గా వ్యక్తిగతంగా ఎన్నో సేవలు చేశారని, ఆమె లేని లోటు తీరనిదని పలువురు కొనియాడారు. ఎంపిటిసీ లక్ష్మి, టిడిపి నాయకులు వరప్రసాద్‌బాబు, సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, సిపిఎం మండల కార్యదర్శి బాలకృష్ణ,. సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి, తిమ్మక్క పార్థీవదేహాన్ని సంధర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు.

**సర్పంచ్ మృతికి ఎమ్మెల్యే సంతాపం :** కైరుప్పల గ్రామ సర్పంచ్ కాసారం తిమ్మక్క మృతి పట్ల ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి, సంతాపం తెలిపారు. చిన్నహోతూరు సర్పంచ్ హరిక్రిష్ణ, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు సంతాపం తెలిపారు.

## ఈఈఎల్‌ఎల్ ఒలింప్‌యాడ్‌లో..

: స్కాలర్స్ స్కూల్ విజయకేతనం..




**నందికొట్కూరు, మార్చి 1, ప్రభాతవార్త:** ఈఈఎల్‌ఎల్ ఒలింపియాడ్ 2025–26లో స్కాలర్స్ స్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఆదివారం అనంతపురంలోని ఏబిసి స్కూలులో నిర్వహించిన ఈఈఎల్‌ఎల్ పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు అశ్విని సాయి కాళ్ళూరి 1వ తరగతి మొదటి బహుమతి, ప్రవీణ్‌కుమార్ గౌడ్ 2వ తరగతి ద్వితీయ బహుమతి, 4వ తరగతి తస్లీమ్ 3వ బహుమతి సాధించి విజేతలుగా నిలిచారని పాఠశాల చైర్మన్ కాళ్ళూరి శివప్రసాద్ తెలిపారు. చిన్నారులు విజయకేతనం ఎగురవేయడంతో కరస్పాండెంట్ కాళ్ళూరి లక్ష్మి, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## కిషాన్ మోర్చా ఉపాధ్యాక్షులుగా సి.సి. రంగన్న



**పత్తికొండ, మార్చి 1, ప్రభాతవార్త:** కిషాన్ మోర్చా ఉపాధ్యాక్షులుగా సి.సి.రంగన్న నియమితులయ్యారు. పత్తికొండ ఏబీవీపి కార్యకర్త నుండి బీజేవైఎం జిల్లా అధ్యక్షులుగా బిజెపి అసెంబ్లీ ఇన్‌చార్జ్ గా అనేక పదవులలో పార్టీ బిజెపి అభివృద్ధి కోసం కృషి చేసిన రంగన్నకు ఉపాధ్యాక్ష పదవి దక్కడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో రంగన్న మాట్లాడుతు నాపై నమ్మకం ఉంచి ఉపాధ్యాక్షుని పదవి ఇవ్వడం పట్ల జిల్లా అధ్యక్షుడు బసవరాజు కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి సీనియర్ నాయకులు గోవర్దన్ నాయుడు, నరేష్ ఆర్కే, సురేంద్ర, గోరంట్ల, చంద్రన్న, శంకరయ్య, లక్ష్మిస్వామి నాయుడు, లక్ష్మన్న, శంకర్‌బాబు అభినందనలు తెలిపారు.

## శ్రీ భీమలింగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి విరాళం



**ఆలూరు, మార్చి 1, ప్రభాతవార్త:** ఆలూరు పట్టణంలో కోటవీధిలో ఉన్న శ్రీ భీమలింగేశ్వరస్వామి పురాతన ఆలయం అభివృద్ధి చేసేందుకు ఆలయ కమిటీ నిర్వా హకులు భక్తులను తమ వంతు సహాయంగా విరాళాలు ఇవ్వాలని కోరారు. అందులో భాగంగా ఆలూరుకు చెందిన మాజీ మంత్రి మూలింటి మారెప్ప మేనల్లుడు అజయ్ ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయంగా రూ. 50 వేలు అందజేశారు. అలాగే పట్టణంలోని కొట్టాలగేరి జొలదరాశి ఎర్రిస్వామి కుమారుడు నానీ (మురళీ) రూ. 20 వేలు అందజేశారు. దాతలు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ నిర్వా హకులు, గ్రామపెద్దలు దాతలను శాలువాలతో ఘనంగా సత్కారించారు. నాని మల్లికార్జున, నర్సింహులు, ఉరుకుందరెడ్డి, ఆలయ కమిటీ నిర్వాహకులు గజేంద్రగౌడ్, అంగడి మల్లికార్జున, గంగాధర్ పాల్గొన్నారు.

## అర్ధాంతరంగా నిలిచిపోయిన రోడ్డు మరమ్మత్తు పనులు



**తుగ్గలి, మార్చి 1, ప్రభాతవార్త:** మండల పరిదిలోని జి.ఎర్రగుడి గ్రామం నుండి తుగ్గలి వరకు చేపట్టాల్సిన రోడ్డు మరమ్మత్తు పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. గతంలో ఎంతో హడావుడిగా భారీ ఆశలతో ప్రారంభమైన రోడ్డు మరమ్మత్తు పనులు ప్రస్తుతం ఎక్కడికక్కడే ఆగిపోవడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు మరమ్మత్తు పనులను పత్తికొండ ఎమ్మెల్యే ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా ఈ రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభోత్సవం జరగడంతో త్వరలోనే తమ కష్టాలు తీరుతాయని ప్రయాణికులు ఈ ప్రాంత ప్రజలు ఆశించినప్పటికి క్షేత్రస్థాయిలో పరిస్థితి మా త్రం అందుకు భిన్నంగా ఉందని పలువురు వాహనాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూతన సిసి రోడ్డు మరమ్మత్తు పనుల్లో భాగంగా కేవలం జి. ఎర్రగుడి గ్రామంలో మాత్రమే సిసి రోడ్డు పనులను పూర్తి చేసి అధికారులు చేతులు దులుపుకున్నారు. అక్కడి నుండి తుగ్గలి వరకు ఉన్న మిగిలిన రోడ్డు మార్గాన్ని పట్టించుకోకపోవడంతో ప్రయాణం నరకప్రాయంగా మారింది. రోడ్డుపై ఉన్న గుంతలు తేలిన కంకర వల్ల వాహనాదారులు తరుచుగా ప్రమాదలకు గురి అవుతున్నామని వాహనాదారులు వేదన వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే పనులు ప్రారంభించినప్పుడు సంతోషపడ్డాం, కానీ కాంట్రాక్టర్ మరియు అధికారుల నిర్లక్ష్యం కారణంగా కేవలం కొంతవరకే రోడ్డు పనులు చేసి మిగిలిన రోడ్డును వదిలేయడం ఎంటో అర్థం కావడంలేదంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బెంగుళూరు..మంత్రాలయం వెళ్ళే ప్రధాన మార్గం కావడంతో నిత్యం వందలాది వాహనాలు తిరుగుతుంటాయి. రోడ్డు పనులు పూర్తి కాకపోవడంతో సమయం వృదా అవడమే కాక వాహనాలు దెబ్బతింటున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. రోడ్డు మరమ్మత్తు పనులు ఆలస్యం కావడం పట్ల కాంట్రాక్టర్ తీరుపై నిర్లక్ష్యం వహిస్తున్నా అధికారులపై ప్రయాణికులు తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నిలిచిపోయిన రోడ్డు మరమ్మత్తులు నాణ్యమైన పనులతో వేగవంతంగా పూర్తిచేసి ప్రజలకు కలుగుతున్న ఇబ్బందలను తొలగించాల్సిన అవసరం ఎంతైన వుంది.

## నిత్యన్నదానం,గోసంరక్షణ, ప్రాణదాన ట్రస్ట్‌కు దాతలు విరాళం





**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి 1, ప్రభాతవార్త :** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన వితరణ పథకంనకు గుంటూరు వాస్తవ్యులు రాజేశ్వరరావు దంపతులు రూ.1,01,116/–ల విరాళమును ఆదివారంనాడు అందజేసారు. అదే విధంగా హైదరాబాద్ వాస్తవ్యులు యం.అవినాష్ అనుదాత గోసంరక్షణ పథకానికి రూ.1,00,000/–ల విరాళంను,మరియు ప్రాణదానట్రస్ట్‌కు రూ.1,00,000/–ల విరాళంను శ్రీశైలదేవస్థానం ఈఓ యం.శ్రీనివాసరావుకు అందజేసారు.దాతలకు దేవస్థానం తరుపున తగు రశీదు,ప్రసాదాలు,శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు.

## 3న ఆలయం మూసివేత



**బండిఆత్మకూరు, మార్చి 1, ప్రభాతవార్త:** ఈనెల 3న చంద్రగ్రహనం సందర్భంగా మంగళవారం 8.30 గంటలకు ఓంకార క్షేత్రంలోని శ్రీగంగ ఉమా సమేత సిద్దేశ్వరస్వామి దేవస్థానం మూసివేస్తున్నట్లు ఆలయ చైర్మన్ చెన్నారెడ్డి ఆలయ అధికారి నాగప్రసాద్‌లు తెలిపారు. తిరిగి మరలా 4వ తేది బుధవారం ఆలయ శుద్దిచేసి సంప్రోక్షన కార్యక్రమాలు నిర్వహించి యధావిధిగా భక్తులకు దర్శనం కల్పించడం జరుగుతుందని భక్తులు గమనించాలని కోరారు.

## సంబంధిత శాఖలతో సమన్వయం చేసి తక్షణ చర్యలు తీసుకుంటాం..

– జిల్లా కలెక్టర్



**కర్నూలు మున్సిపల్, మార్చి 1, ప్రభాతవార్త :** జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన పలు అభ్యర్థనలు, సమస్యలపై జిల్లా కలెక్టర్ జి రాజకుమారి సమగ్రంగా స్పందించారు. సబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి తక్షణ చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. నూనెపల్లె నుండి కోవెలకుంట్ల వరకు జరుగుతున్న రహదారి విస్తరణ పనుల్లో భాగంగా రహదారి ఇరువైపులా ఉన్న బోరు ్ల ప్రభావితం అవుతున్నాయని స్థానిక ఎంపీపీ ప్రస్తావించారు. స్పందించిన కలెక్టర్ జాతీయ రహదారి అధికారులతో చర్చించి బోర్ల పునరుద్దరణకు చర్యలు చేపడతామని తెలిపారు. డోన్ మండలం ఎర్రగుంట్ల గ్రామంలో మండల ప్రాథమిక పాఠశాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అప్‌గ్రేడ్ చేసినప్పటికి తరగతి గదులు సరిపోక విద్యార్థులు నేలపై కూర్చోని చదువుతున్న పరిస్థితి ఉందన్నారు. డేస్కులు, ఇతర కనీస వసతులు అందలేదని సమావేశ దృష్టికి తెచ్చారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తు అధికారుల బృందంతో స్థల పరిశీలన జరిపి అవసరమైన సదుపాయాలు, ముఖ్యంగా ఫ్లోరింగ్ పనులు తక్షణమే చేయిస్తామని కలెక్టర్ తెలిపారు. డోన్ ప్రాంతంలో రేసన్‌కార్డులో పిల్లల పేర్లు చేర్చడంలో సమస్యలున్నాయని జడ్పీటీసీ సభ్యుడు వెల్లడించారు. స్పందించిన కలెక్టర్ సచివాలయ సిబ్బంది ద్వారా అర్హుల వివరాలు పరిశీలించి సమస్యను పరిష్కరించాలని జిల్లా సరఫరాల అధికారిని ఆదేశించారు. డోన్ వాటర్ గ్రిడ్‌ను రూ.450 కోట్ల వ్యయంతో అమలు చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అదనంగా నంద్యాల జిల్లాలో మరో 5 వాటర్ గ్రిడ్‌ల కోసం సుమారు రూ.2500 కోట్ల ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఈప్రాజెక్టులకు సంబంధించిన డీపీఆర్ పరిశీలన పూర్తి అయి మంజూరుకు సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. కొత్తపల్లె మండలంలోని బావపురం గ్రామంలో తాగునీటి సమస్యపై స్థానికులు చేసిన విజ్ఞప్తిని గమనించి గతంలోని నిలిచిపోయిన పనులను సమీక్షించి ప్రత్యామ్నాయ వనరుల ద్వారా నీటి సరఫరా కల్పించేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అన్నిశాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## వర్గీకరణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళీలు



**ఆస్పరి, మార్చి 1, ప్రభాతవార్త:** మందకృష్ణ మాదిగ నాయకత్వ ఉద్యమ సమయంలో వర్గీకరణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల చిత్రపటాలకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పిఎస్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఆదివారం మండల కేంద్రమైన ఆస్పరిలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిన్న సంజన్న,ఎంఎస్పీ మండల అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతు 30 ఏళ్ళ సుధీర్ఘ పోరాటంలో అన్నో అవాంతరాలు దాటుకొని పోరాటం చేశరని ఆ పోరాట ఫలితమే మందకృష్ణ మదిగ నాయకత్వంలో 2024 ఆగష్టు 1వ తేదీ వర్గీకరణ సాధించుకున్నామని వారు తెలిపారు. ఈ వర్గీకరణ అమరవీరులకు అంకితమని వారు తెలిపరు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాయలసీమ రైతులకు సాగునీరు అందించడమే వైకాపా లక్ష్యం : మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి



**వెల్దుర్తి, మార్చి 1, ప్రభాతవార్త :** రాయలసీమ ప్రాంత రైతులకు సాగునీరు అందించడం, రాయలసీమ ప్రాంత అభివృద్దిని సాధించడం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అనా ్నరు. వైఎస్సార్‌సీపీ స్టేట్ కో–ఆర్డినేటర్ సజ్జ ల రామ క్రిష్ణారెడ్డి పర్యవేక్షణలో రాయలసీమ జిల్లాల కో–ఆర్డి నేటర్ మాజీ మంత్రి,ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధ్యక్షతన కడప జిల్లా పార్టీ అధ్యక్షులు రవీంద్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో కడపలోని మేడ కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన రాయలసీమ లిఫ్ట్ పూర్తి కోసం–భవిష్యత్ కార్యాచరణపై నిర్వహించిన ముఖ్య సమావేశంలో ఉమ్మడి కర్నూలు,నంద్యాల జిల్లాల వైకాపా ఎమ్మెల్యేలు,పార్టీ ముఖ్యనాయకులతో కలిసి పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి పాలొ ్నన్నారు.రాయలసీమ ప్రాంత అభివృద్ధికి అత్యంత కీలకమైన లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును త్వరతిగతిన పూర్తి చేయడానికి చేపట్టాల్సిన చర్యలు,ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు,పార్టీ తరపున చేపట్టాల్సిన భవిష్యత్ కార్యచరణపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో కడప,తిరుపతి పార్లమెంట్ సభ్యులు వైఎస్. అవినాష్‌రెడ్డి, గురుమూర్తిలతో పాటు మాజీ మంత్రి రోజా,శ్రీకాంత్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరావు హాజరు కాగా వారిని మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి మర్యాదపూర్వకంగా పలకరించి పార్టీ స్థితిగతులను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు,నంద్యాల జిల్లాల వైకాపా ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సిలు, పార్టీ ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి వార్త



**వెల్దుర్తి, మార్చి 1, ప్రభాతవార్త :** ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచిన జాతీయ తెలుగు దినపత్రిక వార్త పత్రిక అని పత్తికొండ నియోజకవర్గ వైకాపాయూత్ విభాగం అధ్యక్షులు నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎస్.బోయినపల్లి గ్రామంలో అశోక్‌కుమార్‌రెడ్డి స్వగృహంలో వార్త–2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను వెల్దుర్తి మండల వార్త తెలుగు దినపత్రిక పాత్రికేయుడు షేక్.అమీర్,చిన్నారి అర్‌హాన్‌తో కలిసి ఆదివారం గ్రామసర్పంచ్ నర్సింగ్ శివజ్యోతి, నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డి,చిన్నరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అశోక్‌రెడ్డి మాట్లాడుతూ వార్త పత్రిక యాజమాన్యానికి క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఏ సమస్య వచ్చిన అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా అందరి మన్ననలు పొందుతున్నది వార్త అన్నారు. ఎస్.బోయినపల్లి గ్రామ సర్పంచ్ నర్సింగ్ శివజ్యోతి పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో 16 వార్డుసభ్యులు సిద్ద తెదేపాలో చేరిక

– పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన మండల తెదేపా నాయకులు..



**వెల్దుర్తి, మార్చి 1, ప్రభాతవార్త :** వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయతీలోని 16వ వార్డు సభ్యులు, వైకాపా నాయకుడు పశులసిద్ద స్థానిక బొమ్మన శివశంకర్‌రెడ్డి (తెదేపా) కార్యాలయంలో తెదేపా నాయకులు ఎర్ర బజారు ఆధ్వర్యంలో తెదేపాలో చేరారు.మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,వెల్దుర్తి సొసైటి అధ్యక్షులు, తెదేపా యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి పశులసిద్దకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఎట్టకేలకు పసులసిద్ద పసుపుకండువా కప్పుకున్నారు.ఈ సందర్బంగా బలరాంగౌడ్, రమకాంత్‌రెడ్డి మాట్లాడుతూ రాబోవు రోజుల్లో మరికొంతమంది వైకాను వీడి తెదేపాలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రామళ్లకోట తెదేపా నాయకులు రామక్రిష్ణఆచారి, రామస్వామి, నాయకులు బజారు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యతరగతిపై.. కూటమి కబ్జా పంజా..!



**(మొదటి పేజీ తరువాయి ) :** ఇతర సర్టిఫికెట్స్ గాని ఏమీ లేవు. కేవలం శతాబ్ద కాలం నాటి ఒక డాక్యుమెంట్ను చూపిస్తూ తప్పుడు పత్రాలతో లేఅవుట్ యాజమాన్య హక్కులను మార్చుకున్నారు. సర్వేనెంబర్ 162 లో 6.49 ఎకరాలలో 1984లో నిబంధనల మేరకు 367/1984 నెంబర్తో లేఅవుట్ అప్రూవల్ అయింది. బాలాజీ ఎస్టేట్స్ యజమానులు పీసి మల్లయ్య, విజయ్, సుబ్బయ్య అనేవారు సదరు లే అవుట్ ను అప్రూవల్ చేయించుకున్నారు. ఆ మేరకు అందులో ప్లాట్లను మధ్యతరగతి వారికి అమ్మేశారు. అందులో కొందరు ఇల్లు కట్టుకున్నారు మరికొందరు బ్యాంకు నుండి రుణాలు తీసుకున్నారు మొత్తం మీద సదరు లేఔట్ లోని ప్లాంట్లపై చాలా ఆర్థిక వ్యవహారాలు నడిచాయి. అయితే తాజాగా టెక్నికల్ ప్రాబ్లమ్స్, ఇతరత్రా వ్యవహారాలతో సదరు వెంచర్ లోపల భూములు రెవెన్యూ రికార్డులలో అన్ క్లైమ్ డ్ భూములుగా చూపుతున్నాయి. దీనిని ఆసరాగా తీసుకుని కొందరు అక్రమార్కులు ముందుకు వచ్చారు. సుమారు 97 సంవత్సరాల క్రితం డాక్యుమెంట్ వెలుగులోకి తీసుకొచ్చారు. డాక్యుమెంట్ నెంబర్ 1193/1928 ప్రకారం ఆ స్థలం శ్రీమతి హయాతుబీ అనే మహిళదిగా చూపించారు. అప్పట్లో ఆ స్థలం ఆమెదే అయి ఉండవచ్చు ఆ తర్వాత ఆ స్థలం ఎవరికి అమ్మారు ఎక్కడ అమ్మారు వారసులు ఎవరు అనే వివరాలు ఏమి వెలుగులోకి రాలేదు. దీంతో సదరు హయాతుబీ మా అవ్వ అంటూ కొందరు రికార్డులు పుట్టించారు. అందులోనూ ఫ్యామిలీ ట్రీ కానీ లింకు డాక్యుమెంట్లు కానీ అవసరమైన కీలక పత్రాలు ఏమీ లేవు. కేవలం పైపై పత్రాలు మాత్రమే ఉన్నాయి. ఆ పత్రాలతో సర్వేనెంబర్ 162 లోని భూమిని తమ పేర్లమీదికి మార్చుకున్నారు అందులోని 367/1984 లేఅవుట్ యాజమాన్య హక్కులు కూడా మారిపోయాయి. అందుకు తాజాగా ఆదోని తాసిల్దార్ కార్యాలయంలో మ్యూటేషన్ చేశారు. ఇందులో భారి అవినీతి జరిగినట్లు తెలుస్తోంది. అసలు సదరు లేఔట్ ఉన్న ప్రాంతానికి సంబంధించిన వీఆర్వో అంగీకరించని పక్షంలో ఆయనతో బలవంతంగా సెలవు పెట్టించారని చర్చ జరుగుతోంది. అయితే ఆ స్థానంలో ఇన్చార్జిగా వచ్చిన వీఆర్ఓ ను సాధారణ పొలంలోకి తీసుకెళ్లి ఇదే సదరు 162 సర్వే నెంబర్ అంటూ నమ్మించి అక్కడ ఫోటోలు తీశారంటున్నారు. ఇక తాసిల్దార్ స్థాయిలో జరగాల్సిన వ్యవహారమంతా అక్రమంగా జరిపారని చర్చ జరుగుతోంది. అన్నిటిని మించి ఈ మొత్తం వ్యవహారం కూటమినేత కనుసన్నలలో జరిగిందని, అందుకుగాను ఆయా వ్యక్తుల స్థాయిని బట్టి రూ.లక్షలు, రూ.కోట్లు చేతులు మారినట్లు రాజకీయ వర్గాల్లో చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా ఖాళీగా ఉన్న భూములు కబ్జా చేస్తే ఆ వ్యవహారాన్ని యజమానులు పరిష్కరించుకుంటారు. అయితే ఇక్కడ లేఅవుట్లో పదుల సంఖ్యలో మధ్యతరగతి వారు ఉన్నారు. వారందరూ ఏకమై ఈ కూటమి నేత ఆధ్వర్యంలోని అక్రమార్కులపై పోరాటం చేయగలరా.. అందుకు వారి బలం సరిపోతుందా? అయినా ఈ నేతలు మధ్యతరగతి వారిని దోచుకోవడం ఎంతవరకు సమంజసం.. అనే ప్రశ్న సర్వత్రా వినిపిస్తోంది. అంతేగాక ఈ వ్యవహారంతో ఆదోని ప్రాంతంలో కూటమి ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో వ్యతిరేకత వచ్చే అవకాశం ఉంది. ఇందులో ప్రధానంగా కూటమి ప్రభుత్వం అంటే ఒక పార్టీ కాదు మూడు పార్టీలకు అవినీతి మరకలు అంటుకున్నట్లే అని ప్రజలు అంటున్నారు.

## తిమ్మాపురంలో విత్తన పసుపు దగ్ధం



**మహానంది, మార్చి 1, ప్రభాతవార్త :** మహానంది మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన బొడెద్దుల ఆంజనేయులు అనే రైతుకు చెందిన విత్తనం పసుపు ప్రమాదవశాత్తు కాలిపోయింది. గ్రామ సమీపంలోని పోలేరమ్మ గుడి వద్ద విత్తన పసుపును ఉంచుకోగా కాలిపోయిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు రూ.60 వేలకు పైగా నష్టం వాటిల్లిందన్నారు. ప్రమాదవశాత్తు జరిగిందా? లేదా ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు అంటించారా అనే వివరాలు తెలియాల్సి ఉందని రైతు వాపోయారు.

## తమ జాతి బిడ్డల కోసం వారి ప్రాణత్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ



**ఆళ్లగడ్డ, మార్చి 1, ప్రభాతవార్త :** మాదిగ అమరవీరులు తమ జాతి బిడ్డల కోసం చేసిన ప్రాణత్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ జరిగిందని నంద్యాల జిల్లా ఎంఎస్పీ అధికారి ప్రతినిధి కె పి ఓబులేసు మాదిగ అన్నారు. ఆదివారం మాదిగ అమరవీరుల దినోత్సవం ఆళ్లగడ్డ పట్టణంలోని ఆర్ అండ్ బి దగ్గర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అదేశాల మేరకు నిర్వహించారు.ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణత్యాగం చేసిన 11 మంది మాదిగల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.ఆయన మాట్లాడుతూ 2004లో గాంధీభవన్ ముట్టడిలో మాదిగ జాతి బిడ్డల భవిష్యత్తు కోసం తమ ప్రాణాలు కూడ లెక్కచేయకుండా 11 మంది మాదిగలు తమ ప్రాణాలను త్యాగం చేశారన్నారు. వారి త్యాగ ఫలితమే నేడు ఎమ్మార్పీఎస్ ఏబిసివర్గీకరణ జరిగిందన్నారు. ఆళ్లగడ్డ ఎమ్మెస్పీ అధ్యక్షులు నాగిపోగుల బాల ఓబులేసు మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎస్ ఓబులేసు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రాజేష్ మాదిగ, ఎంవిఎఫ్ నాయకులు తిరుపతయ్య మాదిగ పాల్గొన్నారు.

## రాజముద్ర పాసు పుస్తకాల పంపిణి

– రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**బండిఆత్మకూరు, మార్చి 1, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రీ సర్వే జరిగిన గ్రామాల యందు రాజముద్రతో కలిగిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణి కార ్యక్రమం జరుగుతుందని తహశీల్దార్ పద్మావతీ తెలిపారు. ఈమేరకు అందులో భాగంగా మండల పరిధిలోని సంతజూటూరు గ్రామంలో నేడు 10 గంటలకు గ్రామసభ నిర్వహించి అందులో రాజముద్ర కలిగిన పాసుపుస్తకాలను పంపిణి చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈఅవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో రాజముద్ర గల పాసుపుస్తకాలు తీసుకున్న రైతులు వారి వద్ద ఉన్న పాత పుస్తకాలు తిరిగి ఇవ్వాలన్నారు.

## నేరప్రవృతికి స్వస్తిపలికి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి



**నంద్యాల, మార్చి 1, ప్రభాతవార్త ప్రతినిధి:** నేర ప్రవృత్తికి స్వస్తిపలికి సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని పోలీస్ అధికారులు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ అదేశాల మేరకు జిల్లాలో నేర నియంత్రణ శాంతిభద్రతల పరిరక్షనలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు వారి స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షిటర్లకు, నేర చరిత్ర గలవారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్‌ప్రవర్తనతో జీవించాలని నేర ప్రవృత్తికి స్వస్తిపలికి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరాతీశారు. అసాంఘీక చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనరాదని మీపై నిరంతర నిఘా ఉంటుందని పోలీసుల మాటలు వినకుండా అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే పీడీయాక్టు, బైండోవర్ కేసులు నమోదుచేసి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## ముగిసిన పట్టాభిరామ విగ్రహా ప్రతిష్ట



**కొలిమిగుండ్ల, మార్చి 1, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కోర్‌మాన్‌పల్లి గ్రామ దగ్గరలో ఉన్న గుండం అంజనేయస్వామి సమీపంలో శ్రీపట్టాభిరామ గుడిని నూతనంగా నిర్మించి గత 27, 28, మార్చి 1వ తేదితో ప్రతిష్టకార్యక్రమం ముగిసింది, మూడు రోజులు పూజలు చేసి ధ్వజస్థంభ ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమం అబ్దులాపురం, కోర్‌మాన్‌పల్లి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఇటికాల బాల్‌రెడ్డి వీరి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం, అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ ప్రతిష్టకార్యక్రమంలో పాల్గొన్నారు. మరియు చల్లా భగీరథరెడ్డి సతీమణి చల్లా శ్రీలక్ష్మీ, టీడీపీ సీనియర్ నాయకుడు ఐవి పక్కీర్‌రెడ్డి, ఉగ్రసేనారెడ్డి, ఇటీక్యాల శేఖర్‌రెడ్డి, కోర్‌మాన్‌పల్లి విజయభాస్కర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, లైన్ ఇన్‌స్పెక్టర్ జయ నాయక్ విజయశేఖర్ గౌడ్ తదితరులు ఈకార్య క్రమంలో పాల్గొన్నారు. చుట్టుపక్కల గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు అండగా కూటమి ప్రభుత్వం..

**: ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి.**



**ఆత్మకూరు, మార్చి 1, ప్రభాతవార్త :** అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు, చిరు ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని శ్రీశైల నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి స్పష్టం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చరిత్రలోనే తొలిసారిగా రెండు సార్లు అంగన్వాడీ వేతనాలు పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వంతోపాటు సీఎం చంద్రబాబు నాయుడికి దక్కుతుందన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో అంగన్వాడీలకు ఇచ్చిన ప్రతిహామీని అమలుచేయడానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషిచేస్తోందన్నారు. కూటమి అధికారం లోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీటిసౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.86.68 లక్షలు విడుదల చేశామన్నారు. ఒక్కో కేంద్రానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. అంగన్వాడీలకు ప్రతి నెల ఒకటో తేదీనే వేతనాలు అందేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. తద్వారా జీతాల ఆలస్యానికి శాశ్వతంగా చెక్ పెట్టామని వివరించారు. 58,204 మంది అంగన్వాడీ వర్కర్లు, సూపర్వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు రూ.75 కోట్ల వ్యయంతో 5జి స్మార్ట్ ఫోన్లు అందించామన్నారు. ఈ ఫోన్ల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు మరింత వేగంతోపాటు సమర్థవంతంగా సేవలు అందుతున్నాయని వివరించారు. అంగన్వాడీ కేంద్రాల హాజరు 70 శాతం నుంచి 96 శాతానికి పెరగడం... కూటమి పాలనకు వచ్చిన ప్రత్యక్ష ఫలితమని అభివర్ణించారు. ఏళ్ల తరబడి అంగన్వాడీలు ఎదురు చూసిన గ్రాట్యుటీ కలను కూటమి ప్రభుత్వం నిజం చేసిందని ఎమ్మెల్యే బుడ్డా వివరించారు. గ్రాట్యుటీ చెల్లింపుల కోసం 2025 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్లో రూ.20 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అంగన్వాడీలకు అండగా నిలిచామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5,000 మినీ అంగన్వాడీలను పూర్తి స్థాయి అప్గ్రేడ్ చేస్తోందని భరోసా ఇచ్చారు. అందులో భాగంగా మినీ అంగన్వాడీ కార్యకర్తలకు టీచర్ పదోన్నతి కల్పించి, పూర్తి స్థాయి వేతనాలు అందించనుందని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి వివరించారు. అలాగే కొత్తగా 5,000 మంది అంగన్వాడీ సహాయకులను కూటమి ప్రభుత్వం నియమించనుందని ఎమ్మెల్యే బుడ్డా వెల్లడించారు. అంగన్వాడీలు ప్రతిపాదించిన డిమాండ్లలో తొమ్మిదింటిని ఇప్పటికే కూటమి ప్రభుత్వం పరిష్కరించిందన్నారు. వేతనాల పెంపు అంశాన్ని కూడా వీలైనంత వరకు అమలు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ.. ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రతినెల ఒకటోతేదీనే వేతనాలు చెల్లిస్తూ, ఉద్యోగులకు భరోసాగా కూటమి ప్రభుత్వం నిలుస్తోందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక రంగాన్ని దివాళ తీసి వెళ్ళిందని విమర్శించారు. వారు చేసిన అప్పులకు రాష్ట్రానికి వస్తున్న ఆదాయంతో పాటు ఇంకా అప్పులు తెచ్చి వడ్డీలు కట్టాల్సిన పరిస్థితి నేడు రాష్ట్రంలో నెలకొందని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పేర్కొన్నారు

## 8న స్వాతి వేడుకలు

**బనగానపల్లె, మార్చి 1, ప్రభాతవార్త :** పట్టణ శివారులో ఉండే భానుముక్కల గ్రామంలో, రవలకొండపైవెలసిన,శ్రీశ్రీ శ్రీ చెంచులక్ష్మి సమేత పావన నరసింహ స్వామి దేవస్థానం నందు ఈనెల 8వ తేదీ ఆదివారం స్వాతి రోజు ప్రత్యేక పూజలు జరుపబడుతుందని, దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు, ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, ధర్మకర్త, నిర్మాణకర్త, విశ్వహిందూ పరిషత్ ప్రచారకులు మరియు ప్రధాన అర్చకులు బాలిశెట్టిపావననరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలియజేశారు. నరసింహమూర్తి మాట్లాడుతూ ఉదయంనుంచే తులసీదళాలతో అర్చనలు, అభిషేకాలు, కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు జరుగునని తెలిపారు.దేవస్థానము నందు నవ నరసింహ నవగ్రహాలు, పుట్టుశిల, పుట్ట, స్వయంభూ విగ్నేశ్వర శివలింగము మొదలగు 29 విగ్రహాలు ఉన్నాయని తెలియజేశారు. ఈ అవకాశాన్నిభక్తులందరు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.

## రిజర్వేషన్ల వర్గీకరణ కోసం ప్రాణ త్యాగం చేశారు



**ప్యాపిలి, మార్చి1, ప్రభాతవార్త :** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరులను స్మరించాలని మండల ఎమ్మార్పీఎస్ నాయకులు రెడ్డిపోగు విజయ్ మాదిగ కోరారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఆశువులు బాసిన మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం పోరాటాలు చేయడం వల్లనే మాదిగ బిడ్డలు రిజర్వేషన్ ఫలాలను అనుభవిస్తున్నారని గుర్తు చేశారు. వర్గీకరణ సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన వారిని స్మరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం నాయకులు సుంకన్న, తిమ్మరాజు, నాగరాజు, రామకృష్ణ, రాము, మధు, నాగేశ్వరరావు, సంజీవయ్య, చంద్రపల్లి ఓబులపతి, శీన య్యతదితరులు పాల్గొన్నారు..

## రోడ్డు ప్రమాదాలపై డ్రైవర్లు అప్రమత్తంగా ఉండండి..



**ఆత్మకూరు, మార్చి 1, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదాలపై వాహనదారులు అప్రమత్తంగా ఉండే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని వాహన డ్రైవర్లకు ప్రజలకు రహదారి భద్రతపై ఆత్మకూరు డివిజనల్ పోలీస్ అధికారి ఆర్. రామాంజి నాయక్ అర్బన్ సీఐ ఓ. మహేశ్వర్ రెడ్డి అవగాహన కల్పించారు ఆదివారం పట్టణంలోని ఆర్టీసీ డిపో గ్యారేజ్ లో ఆర్టీసీ డ్రైవర్లకు వాహనాదారులకు అవగాహన కల్పించారు ముందుగా ఆర్టీసీ డిపో మేనేజర్ వినయ్ కుమార్ మర్యాదపూర్వకంగా ఆహ్వానం పలికారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ ఆదేశాలతో రోడ్డు భద్రత పై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. దేశవ్యాప్తంగా రహదారి ప్రమాదాల సంఖ్య ఆందోళనకర స్థాయిలో పెరుగుతోందని అన్నారు. చాలా ప్రమాదాలు అతివేగం, నిర్లక్ష్యం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్లే జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఫోర్ వీలర్ వాహనాల్లో ప్రయాణించే వారు సీట్బెల్ట్ వినియోగం అలవాటు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనం నడపరాదని,అది కేవలం డ్రైవర్కే కాకుండా రహదారిపై ప్రయాణించే ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు తెస్తుందని హెచ్చరించారు. అతివేగం వల్ల వాహనాలపై నియంత్రణ కోల్పోయి ప్రమాదాలు చోటుచేసు కుంటాయని, అందుకే వేగ నియంత్రణ పాటించడం అత్యంత అవసరమని తెలిపారు.రహదారి భద్రత ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుని బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు రహదారి భద్రతపై అవగాహన పత్రాలను పంపిణీ చేశారు. ప్రజలు ఈ సూచనలను ఆచరణలో పెట్టి తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడుకోవాలని కోరారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇచ్చి రోడ్లపై కనిపిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. తల్లిదండ్రులకు ముఖ్యమైన హెచ్చరిక పిల్లల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయక తప్పదని ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది పట్టణ ప్రజలు ఆర్టీసీ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ అభివృద్ధి మార్పుకు సంకేతం : వేదాంతు

**కర్నూలు, మార్చి 1, ప్రభాతవార్త :** విద్యారంగ అభివృద్ధి మార్పుకు సంకేతంగా వేదాంతు నిలవడం తామకి ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని సంస్థ సహ వ్యవ స్థాపకుడు, విద్యా వేత్తల అధిపతి ఆనంద్ ప్రకాష్ అన్నారు. జెఈఈ మెయిన్స్ లో రెండు తెలుగు రాష్ట్రాల్లో 118 మంది విద్యార్థులు 90 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించ్నడ, ఇదొక అత్యంత ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది అన్నారు. సాహిల్ బి 99. 72 శాతం మార్కులు సాధించి అగ్ర స్థానంలో నిలిచాడు. తరువాతి స్థానాల్లో భాస్కరభట్ల సాయి ఆదిత్య 99.51 , డి.ఎం. అశ్వత్ 99.34 శాతం నిలిచారు. ముగ్గురు తెలుగు రాష్ట్రాల్లోని వేదాంతు విద్యార్థులు 99.5 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించారన్నారు. 10 మంది విద్యార్థులు 99 శాతం మార్కును దాటారని చెప్పారు. అత్యధిక మార్కులు సాధించి స్థిరమైన పనితీరును వేదాంతు ప్రతిబింబిస్తుందని మరోసారి నిరూపితం అయిందని గుర్తు చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో 17 బోధన కేంద్రాలను నిర్వహిస్తోందని వివరించారు. గతేడాది జాతీయస్థాయి పోటీ పరీక్షల్లో తమ విద్యార్థులు అధిక సంఖ్యలో సత్తా చాటినట్లు వారు గుర్తు చేశారు. కేంద్రాలకు మరింత శక్తినిచ్చేలా వేద్ అనే ఏఐ టూల్ని ఉపయోగిస్తున్నామని సంస్థ సాహ వ్యవస్థాపకులు, సీఈవో వంశీకృష్ణ తెలిపారు. ప్రతి తరగతి గదిలో విద్యార్థి యొక్క సామర్థ్యాన్ని వ్యక్తి గతంగా పరీక్షించడం, ఒకవేళ ఎక్కడ ఇబ్బంది పడుతున్నాడు లాంటి విషయాన్ని సులభంగా కనుక్కనే అవకాశం దీని ద్వారా తెలుస్తుందన్నారు. స్మార్ట్ క్లిక్కర్ల ద్వారా, తరగతిలో విద్యార్థుల రెస్పాన్స్, రియల్ టైం లో ట్రాక్ చేస్తామన్నారు. విద్యార్థులు పర్సనల్ విద్య మార్గదర్శకత్వం కోసం వేద్ ఏఐ ని ఉపయోగించు కోవచ్చని సూచించారు. ప్రశ్నను టైప్ చేయడం లేదా అప్లోడ్ చేయడం ద్వారా 24/7 సందేహ నివృత్తి కోసం ఇనిస్టా సాల్వ్ను ఉపయోగిస్తారని వివరించారు. ప్రశ్న మరింత లోతుగా అర్థం కావడం కోసం సిస్టం ఫోకస్ చేసిన వీడియోలు, గమనికలు, క్విజ్ లను సిఫార్సు చేస్తుందని చెప్పారు. దేశవ్యాప్తంగా పర్సనల్ లైజులు లెర్నింగ్ అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని వారు స్పష్టం చేశారు.

## కీ.శే. కేఈ మాదన్న జ్ఞాపకార్థంగా అన్నదానం



**దేవనకొండ, మార్చి 01, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన దేవనకొండలో ఆదివారం దిగంబర దివానే మూగితాత ఉరుసు సందర్భంగా కీ.శే. కేఈ మాదన్న జ్ఞాపకార్థంగా పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు ఉరుసుకు వచ్చిన భక్తాదులకు అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మ, మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడులు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లడుతూ వివిధ ప్రాంతాల నుంచి ఉరుసుకు వచ్చిన భక్తాదులను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయమని స్థానికులు పేర్కొన్నారు. టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్గౌడ్, సింగిల్ విండో చైర్మన్ రాజశేఖర్గౌడ్, మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప, టీడీపీ నాయకులు రామారావునాయుడు, రాజగోపాల్గౌడ్, శాంతికుమార్, రాముడు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా పేలుడు పదార్థాలు ఉంటే కేసులు



**మంత్రాలయం, మార్చి 01, ప్రభాతవార్త;** మంత్రాలయం, మాధవరం పోలీస్స్టేషన్ పరిధిలో అనుమతులు లేకుండా టపాసులు, బాణసంచా, పేలుడు పదార్థాలను ఉంచుకున్నట్లయితే కఠినమైన చర్యలు తీసుకుంటామని మంత్రాలయం సీఐ రామాంజులు హెచ్చరించారు. ఆదివారం సీఐ స్థానిక కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. గ్రామాల్లో పెళ్లిళ్లు, జాతరలు, ఉత్సవాల సమయంలో అనుమతులు లేకుండా బాణసంచా, టపాసులు ఉపయోగించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కిరాణాషాపుల్లో చిల్లలర కొట్టుల వద్ద అనుమతులు లేకుండా టపాసులు ఉన్నట్లు గుర్తిస్తే వాటిపైన కఠిన చర్యలు తీసుకుని, కిరణాషాపులను సీజ్ చేస్తామన్నారు. మంత్రాలయంలో రాఘవేంద్రస్వామి మఠం పరిదిఢలో ఎవరైనా తోపుడు బండ్లలో సోడా సీసాలో గ్యాస్ నింపి అక్కడికక్కడే వాటిని ఉపయోగించినట్లయితే వారిపైన కూడా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మంత్రాలయంలో ఉన్న హోటళ్లు, వాటి యజమానులు హోటళ్లలో, టిఫిన్ సెంటర్ల దగ్గర అనుమతులు లేకుండా గ్యాస్ సిలిండర్లను ఉపయోగించి అనుమతులు ఉండి సరైన పద్ధతిలో ఫైర్ సేఫ్టీ విధానాలను అనుసరించకపోయినా ఫైర్ అధికారులకు సమాచారం అందించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## విద్య వైద్యానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట

**– హెల్త్ సెంటర్కు భూమిపూజ నిర్వహించిన ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**



**పాములపాడు, మార్చి 1,ప్రభాతవార్తః** విద్య, వైద్యానికి టీడీపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. ఆదివారం పాములపాడు మండలంలోని భానుముక్కల గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్ర నూతన నిర్మాణానికి రూ.40 లక్షలతో ఎమ్మెల్యే గిత్తా భూమి పూజ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికి కార్పొరేట్ వైద్యానికి ధీటుగా ప్రభుత్వ వైద్యశాలల్లో వైద్యం అందేవిధంగా టీడీపీ ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాలకు సైతం ఆరోగ్యసేవలు అందించడం వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈకార్య క్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్రెడ్డి, మండల కన్వీనర్ రవీంద్రనాథ్రెడ్డి, మార్కెట్యార్డు చైర మ్ న్ ప్రసాద్రెడ్డి, నాయకులు హరినాథ్రెడ్డి, బండ్లమూరి వెంకటేశ్వర్రావు, ఉన్నం రామచౌదరి, కృష్ణయ్య, మధుసూధన్రావు, ఉపేంద్ర, రామకృష్ణ, బాల మల్లేశ్వర్రెడ్డి, సురేష్, రామసుబ్బమ్మ, వెంకటేశ్వర్రెడ్డి, వరప్రసాద్రావు, భాస్కర్రెడ్డి, కృష్ణారెడ్డి, వివిధ గ్రామాల నాయకులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా దివానే మూగితాత ఉరుసు



**దేవనకొండ, మార్చి 01, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన దేవనకొండలో కొలువైన శ్రీ దిగంబర దివానే మూగితాత ఉరుసు ఉత్సవాలు ఆదివారం వైభవంగా దర్గా కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ ఉరుసు ఉత్సవాల్లో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా దర్గా వద్ద ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణ చేశారు. స్వామివారి అశ్వాన్ని పూజారులు పురవీధులగుండా ఊరేగించారు. భక్తులు స్వామివారికి మొక్కుబడులు చెల్లించుకున్నారు. స్థానిక సీఐ వేణుగోపాల్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

## అధికారుల గైర్హాజరీ సర్వసభ్య సమావేశంలో..

**రెవెన్యూ, ఎంజిఎన్ఆర్ఈజీఎస్, సంక్షేమ శాఖ గైర్హాజరూ**



**కర్నూలు అర్బన్, మార్చి1, ప్రభాతవార్త :** కల్లూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కల్లూరు ఎంపీపీ శారద, ఎంపీడీవో జి. నాగ శేషాచల రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు గ్రామాల సమస్యలపై చర్చించగా, రెవెన్యూ, ఎంజిఎన్ఆర్ఈజీఎస్ ఈసీ మధుసూదన్, సంక్షేమ శాఖలకు చెందిన కీలక అధికారులు హాజరుకాకపోవడంపై సర్పంచులు, ఎంపీటీసీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో ఉపాధి హామీ పథకంలో పని దినాలను 100 నుంచి 125 రోజులకు పెంచుతున్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయని వెల్లడించారు. మార్చి 16 నుంచి పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయనున్నట్లు పశుసంవర్ధక శాఖ తెలిపింది. ఐసీడీఎస్ సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని ఎంపీడీవో హామీ ఇచ్చారు. మౌలిక సదుపాయాల కోసం నిధులు విడుదలైన పంచాయతీల్లో పనులు వేగవంతం చేస్తామని అధికారులు తెలిపారు. ఎంపీటీసీల పెండింగ్ గౌరవ వేతనాల బిల్లులు పంపించామని, నిధులు రాగానే చెల్లింపులు జరుగుతాయని ఎంపీడీవో తెలిపారు. మండలంలోని గ్రామాల్లో మల్లెపూల తోటలు పండించాలని అధికారులు రైతులకు సూచించారు. ప్రధానంగా చాలా గ్రామాలలో అంగన్వాడి కేంద్రాలు బిల్డింగులు కూలిపోయే పరిస్థితి ఉందని అదిఅధికారుల దృష్టికి తీసుకుపోయామని తెలిపారు. ముఖ్యంగా కె. మర్కాపురం గ్రామ సర్పంచ్ ఘన మద్దిలేటి తమ గ్రామంలో అంగన్వాడీ కేంద్రం అధ్వాన్నంగా ఉంది అని తెలిపారు.గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం దయనీయ స్థితిలో కొనసాగుతోంది. పాత భవనంలో నడుస్తున్న ఈ కేంద్రంలో వెలుతురు, గాలి సరిగా లేకపోవడం, సరుకులు నిల్వ ఉంచడంతో దుర్వాసన వ్యాపించడం వల్ల పిల్లల ఆరోగ్యం ప్రమాదంలో పడుతోంది. గదిలో ఫ్యాన్ తక్కువ ఎత్తులో ఉండటం కూడా ప్రమాదకరంగా మారింది. గత మూడు ఏళ్లుగా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోయిందని సర్పంచ్ ఘణ మద్దిలేటి ఆరోపించారు. కొత్త భవనం నిర్మించాలన్నా లేదా తక్షణ మరమ్మతులు చేపట్టి పిల్లలకు సురక్షిత వాతావరణం కల్పించాలని, ప్రమాదం జరిగేంత వరకు ఉండకూడదని మూడు సంవత్సరాలుగా ఈ విషయాన్ని ప్రభుత్వ అధికారులు దృష్టికి తీసుకు వచ్చినా కూడా ఫలితం లేదని ఆయన తెలిపారు. డిప్యూటీ ఎంపీడీవో నగేష్, ఏవో నాగరాజు పలు శాఖలకు సంబంధించిన అధికారులు ఎంపీటీసీలు సర్పంచులు హాజరయ్యారు.

## బిజెపిలో చేరిన యువకులు



**బనగానపల్లె, మార్చి 1, ప్రభాతవార్త :** పట్టణంలోని స్థానిక అసెంబ్లీ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శివ క్రిష్ణ యాదవ్ ఆధ్వర్యంలో మండలంలోని రామ కృష్ణాపురం పలుకూరు గ్రామాల నుండి వచ్చిన యువత గని కార్మికులు ఆదివారం బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శివ కృష్ణ యాదవ్ మాట్లాడుతూ ఈరోజు భారతీయ జనతా పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా స్వాగతించామన్నారు. ఇవాళ గ్రామీణ ప్రాంతంలో కూడా కార్మికులు యువకులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమం దేశ భద్రత ఆర్థిక అభివృద్ధి వంటి అనేక విషయాల పట్ల పూర్తి అవగాహనతో వారి నాయకత్వంలో దేశం మునుముందుకు వెళుతుంది అనే భావనతో వారికి మద్దతుగా వారు బిజెపి పార్టీలో చేరడం జరిగిందన్నారు.రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ మరియు కూటమి ప్రభుత్వం వారికి అన్ని విధాలుగా అండగా ఉంటుంది అని పేర్కొన్నారు.వారికి కావలసిన మౌలిక వసతులు మరుగుదొడ్లు సంక్షేమ పథకాలు అర్హులైన వారికి పథకాలు అందే విధంగా భారతీయ జనతా పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు యాదగిరి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేయడమే లక్ష్యం అని తెలిపారు.అలాగే ప్రతి గ్రామం కూడా ఆదర్శ గ్రామంగా ఉండాలని సంకల్పంతో నరేంద్ర మోడీ ఏదైతే చేస్తున్నారో అవి ప్రజల్లోకి తీసుకెళ్లి ఇంకా మెరుగైన అభివృద్ధి కోసం కృషి చేయాలని అందులో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ముందుకు వెళ్తున్నామని ఆయన అన్నారు భారతీయ జనతా పార్టీలో చేరిన యువత మరియు కార్మికులకు భరతీయ జనతా పార్టీ బనగానపల్లె శాఖ తరపున వారికి హృదయపూర్వక స్వాగతం తెలియజేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలుకూరు రామకృష్ణాపురం గ్రామాలకు చెందిన విద్యావంతుడు మేధావి పెసల శ్రీకాంత్ మధు గోపాల్ బాండు దేవా చందు దుర్గారావు బి మద్దిలేటి వల్లెపు నాగరాజు దండగల మద్దయ్య వెంకటరాముడు పల్లెం పవన్ కుమార్ పల్లెం సుధాకర్ గోగుల వెంకటసుబ్బయ్య దండవుల శివ పల్లెం సుబ్రహ్మణ్యం శ్రీనివాసులు బెస్త మధు గోపాలు కురువ రామాంజనేయులు దండగల చిన్నరాజు డేరంగుల మోహన్ చెల్లా మద్దిలేటి భూపనపాడు మద్దయ్య గుంటుపల్లి సంతోష్ ముందు చరణ్ పెసల ప్రభాకర్ చిన్న బాల యేసు తిరుమలయ్య సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## ఏపీ జెఏసి జిల్లా కో చైర్మన్గా సుంకన్న ఎన్నిక..



**ఆదోని, మార్చ్ 1, ప్రభాతవార్త :** ఏపీ జె సి జిల్లా కో చైర్మన్గా ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకన్న ఈ ఎన్నిక పట్ల ఎస్ టి యు ఆదోని మండలం మరియు పట్టణ శాఖల పక్షాన రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యుడు మహాదేవప్ప జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి రమేష్ నాయుడు ఉపాధ్యక్షులు రామాంజనేయులు రాష్ట్ర కౌన్సిలర్ సూర్యుడు జిల్లా ఉపాధ్యక్షుడు బి రామాంజనేయులు కార్యదర్శులు లోక్యనాయక్ మరియు గోపాల్ ఆర్థిక కమిటీ సభ్యులు సుధాకర్ బాబు మండల అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి లక్ష్మన్న మరియు రామకృష్ణ పట్టణ శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి బీమ్ రాజు మరియు గంగానాయక్ కౌతాళం మండల దక్ష కార్యదర్శి పి అంజనేయ ఖాదర్ భాషా తదితరులు వర్షం వ్యక్తం చేశారు. సుంకన్న మాట్లాడుతూ ఉపాధ్యక్షులు ఉద్యోగుల సమస్యల పట్ల మరింత ఉధృతంగా రాజలిని పోరాటం చేయడంలో ముందు ఉంటానని అలాగే అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలను ఏకం చేసి ఐక్యమత్యంతో పోరాడి ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్య పట్ల సత్వరం స్పందించేలా తనవంతు కృషి చేస్తానని తెలియజేశారు

## బాణసంచా పేలుడు ఘటనలో మృతిచెందిన కార్మికులకు ఎక్స్గ్రేషియా ప్రకటించాలి



**హొళగుంద, మార్చి 01, ప్రభాతవార్త;** కాకినాడ జిల్లాలో బాణసంచా పలేడులో చనిపోయిన కార్మికులకు ప్రభుత్వం ఎక్స్గ్రేషియా ప్రకటించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె.గిరి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం మండలంలోని ఎల్లార్తి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో సూర్య శ్రీ ఫైర్ వర్క్స్ బాణసంచా తయారీ కేంద్రంలో భారీ శబ్దంతో పేలుడు జరిగిందన్నారు. ఈ ప్రమాదంలో 20 మంది కూలీలు సజీవ దహనమయ్యారన్నారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. వేట్లపాలెం పేద బ్రహ్మదేవం గుడపర్తి గ్రామాలకు చెందిన పేద కూలీలు బీసీ, ఎస్సీ సామాజికవర్గంకు చెందిన కూలీలు అని, రాష్ట్ర ప్రభుత్వం చనిపోయిన కూలీలకు రూ.కోటి చొప్పున ఎక్స్గ్రేషియా ప్రకటించాలన్నారు. గాయపడిన కూలీలకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. భవిష్యత్లో ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. చనిపోయిన కార్మిక కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలన్నారు.

## ఇల్లాలి చదువు.. ఇంటికి వెలుగు..

**: రూ12లక్షల ఉపకారవేతనాలు పంపిణీ**



**వెలుగోడు, మార్చి 1, ప్రభాతవార్త :** ఇంట్లో ఇల్లాలు చదువుకుంటే పిల్లలను చదువులో రాణించేటట్లు చేసి ఇంటికి వెలుగునిస్తుందని ఫౌజియా కరీమ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు విశ్రాంత ఇంజనీర్ ఇన్ చీఫ్, లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు గ్రహిత ముల్లా అబ్దుల్ కరీం అన్నారు. శనివారం వెలుగోడు జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న ఉర్దూ మీడియం విద్యార్థులకు ఫౌజియా కరీమ్ ఫౌండేషన్ అధ్వర్యంలో ఉపకారవేతనల పంపిణీ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌజియా కరీమ్ ఫౌండేషన్ సహాయ కార్యదర్శి అబ్దుల్ అలీమ్ మాట్లాడుతూ తమ తల్లి ఫౌజియా ముస్లీం మహిళ ఉన్నత చదువులకు దూరమౌతున్నారని తమ తండ్రి విశ్రాంత ఇంజనీర్ ఇన్ చీఫ్ అబ్దుల్ కరీం చెప్పడంతో అయన ఫౌజియా కరీమ్ ఫౌండేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2011వ సంవత్సరం నుంచి వెలుగోడు, అత్మకూరు యందు జూనియర్ కళాశాలలో ఉర్దూ మీడియం తీసుకోని రావడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఈ రోజు వెలుగోడు, అత్మకూరు ఉర్దూ కళాశాలలో చదువుచున్న విద్యార్థులకు, ఉపాధ్యాయలకు, కళాశాల అభివృద్ధి కింద రూ. 12లక్షల ఉపకారవేతనాలు అందజేయడం జరిగిందన్నారు. అలాగే కళాశాల 2024-25 విద్యా సంవత్సరంలో జూనియర్, సీనియర్ విభాగాలలో కళాశాల ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన అరుమంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 2,500ల చెక్కులను అందజేశారు. వెలుగోడు మండలంలో ఉర్దూ మీడియంలోపదవ తరగతి పూర్తి అయిన విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్ళడం కష్టం కావాడంతో చదువు మానేస్తున్నారని అందులో ఎక్కువగా విద్యార్థినీలు ఉండడం జరుగుతుందన్నారు.దీంతో వెలుగోడు జూనియర్ కళాశాలలో ఉర్దూ మీడియం ఏర్పాటు చేయుటకు కరస్పాండెంట్ రత్నస్వామి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించారన్నారు. అలాగే ప్రతి పేద విద్యార్థి అర్థికభారంతో చదువును అగిపోకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో బ్యాగ్స్, నోటు పుస్తకాలు, ఫౌజియా కరీమ్ ఫౌండేషన్ అధ్వర్యంలో 2011 నుంచి విద్యార్థులకు బ్యాగ్స్, నోటు పుస్తకాలు, ఉపకారవేతనాలను అందిస్తు వస్తున్నామన్నారు.. గతంలో ఫౌజియా కరీమ్ ఫౌండేషన్ అధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ , మెడికల్ క్యాంపు ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిగమించి తల్లిదండ్రులకు, చదువుచెప్పిన గురువులకు, కళాశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకొని రావాలన్నారు. ప్రతి విద్యార్థి సత్ప్రవర్తనతో మెలిగి ఇతరులకు అదర్శంగా నిలవాలన్నారు. ఐట అధ ్వర్యంలో కరీం, అలీంలకు శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. విశ్రాంత ఉపాధ్యాయులు ఇక్బాల్ అహమ్మద్, తెదేపా నాయకులు హిదాయత్ అలి ఖాన్, ఖలీల్. మైనార్టీ నాయకులు నసురుల్లాఖాన్,అల్ మేవా అసోసియేషన్ స్టేట్ అధ్యక్షులు ఇమ్రాన్, కార్యదర్శి అబులైస్, ఐటా జిల్లా అధ్యక్షులు సలీం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గురుకులం ప్రవేశపరీక్షకు 30 మంది విద్యార్థులు గైర్హాజరు



**పగిడ్యాల, మార్చి 1, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ఆదివారం నిర్వహించిన 5వతరగతి ప్రవేశపరీక్షలకు 30మంది గైర్హాజరైనట్లు ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ తెలిపారు. అమె మాట్లాడుతూ 5వతరగతి ప్రవేశపరీక్షలకు విద్యార్థినీ విద్యార్థులు 228 మంది దఖాస్తులు చేసుకోగా 198మంది మాత్రమే ప్రవేశపరీక్షకు హజరయ్యారనీ 30మంది గైర్హాజరయ్యారనీ తెలిపారు. అదేవిధంగా ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు ప్రవేశపరీక్షకు 227మంది విద్యార్థినీ విద్యార్థులు దరఖాస్తులు చేసుకోగా 210మంది మాత్రమే ప్రవేశపరీక్షకు హాజరయ్యారనీ, 17మంది గైర్హాజరయ్యారన్నారు. ఇంటర్మీడియెట్ ఐఐటి, నీట్ ప్రవేశపరీక్షకు 169మంది విద్యార్థినీ విద్యార్థులు దరఖాస్తులు చేసుకోగా 152మంది మాత్రమే హాజరయ్యారనీ, 17మంది గైర్హాజరనట్లు ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ తెలిపారు.

## చిట్యాలలో గడ్డివాములు దగ్ధం

**క్రిష్ణగిరి, మార్చి 1, ప్రభాతవార్త :** మండల పరిదిలోని చిట్యాల గ్రామంలో మాదిగ సుంకన్న,రామాంజినేయులు అనే రైతుల కు సంభందించిన గడ్డివాములు ఆదివారం జరిగిన అగ్నిప్రమాద సంఘటనలో మంటలు వా ్యపించి అగ్నికి ఆహుతి అయినాయి.బాదితులు తెలిపిన వివరాల ప్రమాదశాత్తు జరిగిన సంఘటనలో సాయింత్రం మంటలు చెలరేగాయి.వాటిని ఆర్పడానికి ప్రయత్నించి అగ్ని మాపక సిబ్బందికి సమాచారం అందించాము అన్నారు.డోన్ అగ్నిమాపక సిబ్బంది సంఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొని వచ్చారు.మంటలు చుట్టుప్రక్కలకు వ్యాపించకుండ చేశారు.సుమారు లక్షరూపాయల మేర నష్టం జరిగినట్లు బాదితులు తెలిపారు .ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేలా చూడాలని అధికారులను కోరారు.

## దేవరగట్టులో మాల మల్లేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

**హొళగుంద, మార్చి 01, ప్రభాతవార్త;** రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధగాంచిన శ్రీ మాల మల్లేశ్వరస్వామి దేవరగట్టులో ఆదివారం పురస్కరించుకుని దేవరగట్టు భక్తులతో కిటకిటలాడింది. శ్రీ మాల మల్లేశ్వరస్వామి వారికి అభిషేకం, బిల్వార్చన, బండారు అర్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆకుపూజ తదితర విశేష పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు గిరిస్వామి, మనోహర్స్వామి తెలిపారు. చిన్నారులు మెట్లకు కుంకుమ, బండారు అంటిస్తూ మెట్లపైకి ఎక్కుతూ భక్తిని చాటుకున్నారు. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ తరపున అన్నదానం ఏర్పాటు చేశారు.

## నిరుపేదలకు చీరలు పంపిణీ



**వెలుగోడు, మార్చి 1, ప్రభాతవార్త :** ముస్లీలకు ఎంతో పవిత్ర మాసమైన రంజాన్ పండగను పురస్కరించుకొని నిరుపేదలకు చీరలను అదివారం పట్టణానికి చెందిన హైకోర్టు న్యాయవాది అబ్దుల్ వాహిద్ అధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఎం పార్టీ జిల్లా నాయకులు రాజశేఖర్, అవాజ్ కమిటీ నాయకులు మహమ్మద్ రఫి,తెదేపా నాయకులు హిదాయత్ అలిఖాన్, వైద్యులు ముల్లా అఫ్రిద్, టైలర్ నూరుల్లాలు పాల్గొని నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలు వుంటూ తమ అదాయం కొంత భాగం నిరుపేదలకు దానాలు చేయడం జరుగుతుందని అందులో నిరుపేదల కూడా అర్థిక ఇబ్బందితో పండుగకు దూరం కాకుండా ఇలా చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్య క్రమానికి పాల్గొనడం చాలా అనందానిస్తుందన్నారు.

## ఏపీటీఎఫ్ ధర్నాను విజయవంతం చేయండి



**ఆత్మకూరు, మార్చి 1, ప్రభాతవార్త :** ఉపాధ్యాయులకు సంబంధించి పెండింగ్లో ఉన్న ఆర్థిక విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మార్చి 3వ తేదీన జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన మహాధర్నా నిర్వహిస్తున్నట్టు ఎ.పి.టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఈ హృదయ రాజు తెలిపారు. ఆదివారం పట్టణంలో ఆత్మకూరు డివిజన్ ఆంధ్ర ప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ నూతన కార్యాలయం ప్రారంభిస్తూ కార్యాలయంలో హృదయ రాజుగారు మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల కాలం ఐనప్పటికీ ఉపాధ్యాయులకు సంబంధించినటువంటి వేతన సవరణ కమిషను నియమించడం గాని, అదేవిధంగా 30 మధ్యంతర భృతిని ప్రకటించడం గానీ చేయలేదని ఇందుకు నిరసనగా తక్షణమే 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని పెండింగ్లో ఉన్న డిఏ లను చెల్లించాలని, ఉపాధ్యాయులకు పని భారం తగ్గించాలని ,అదేవిధంగా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, పలు డిమాండ్ల సాధన కోసం మార్చి మూడవ తేదీన జిల్లా కలెక్టరేట్ చేస్తున్న మహాధర్నాను జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షులు మాధవ స్వామి,సహా అధ్యక్షులు షేక్ ఉమ్మర్ ,గౌరవ అధ్యక్షులు కె.శంకర్,కర్నూలు జిల్లా అధ్యక్షులు ఇస్మాయిల్,ప్రధాన కార్యదర్శి మరియానందం , కొత్తపల్లి ఏపీటీఎఫ్ బాధ్యులు తులసీశ్వర రెడ్డి ఏపీటీఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు

# గుత్తేదారుడిపై.. ఇంజనీర్లుకు అంత ప్రేమేందుకో..!?

**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి01, ప్రభాతవార్త :** శివ...శివా శ్రీశైల మల్లన్న గుత్తేదారుడిపై ఆ ఇంజనీర్లకు అంత ప్రేమేందుకో..? గుత్తేదారుడి పనిపై ఇంజనీర్లకు మక్కువ ఏమిటన్నది ప్రశ్నర్థాకం అయింది..? సోమ్ము ఒకరిది.. సోకు మరోకరిది అన్న చందంలా శ్రీశైలదేవస్థానం ఇంజనీర్లు వత్తాసు పలకడంలో అంతర్యం ఏమిటన్నది వెలుగు చూడాల్సి ఉంది. శ్రీశైలక్షేత్రంలో మాడవీధుల్లో ఎండవేడిమికి భక్తులు కాళ్ళు కాలకుండా పనిచే కొబ్బరి పీచు మ్యాటును గుత్తేదారుడి రోడ్డు కిరింగ్ పనులకు ఇంజనీర్లు వాడడంపై మిమర్శలు వేల్లువేత్తుతున్నాయి. శ్రీశైలక్షేత్రంలో భక్తుల వసతి సదుపాయం గణేష్ సదనం వద్ద పరిపాలన అధికారి వారి నివాస వసతి గృహంను నిర్మాణం చేసారు. రాకపోకలకు సంబందించి రోడ్డు మార్గం ఏర్పటుకు లక్షల రూపాయల వ్యయంతో పనిని చేసేందుకు దేవస్థానం ఇంజనీర్లు టెండర్ ప్రక్రియ గావించారు. ఈక్రమంలోనే రోడ్డు పనిని ఓ గుత్తేదారుడు దక్కించుకున్నారు. రోడ్డు పనులల్లో నాణ్యత మాట దేవుడేరుగు. పనిలో క్వాలిటి ఆండ్ క్వాంటిటి అనేది ఉన్నదా లేదా అనేది సంబందింత అధికారు నిర్ధారించాల్సి ఉంది. అయితే దేవస్థానంలో కొందరు ఇంజనీర్లు రోడ్డు పని గుత్తేదారుడికి ఎకంగా



దేవస్థానం సోమ్ముతో కొనుగోలు చేసిన కొబ్బరి పీచు మ్యాటును రోడ్డు కిరింగు పనులకు అప్పగించడంలో అంతర్యం ఏమిటి..? మాడవీధుల్లో భక్తులకు ఎండ వేడిమికి కాళ్లు కాలకుండా వాడాల్సిన కొబ్బరి పీచు మ్యాటును ఎవరి అనుమతితో గుత్తేదారుని పనికి అప్పగించారన్నది వెలుగు చూడాల్సి ఉంది. ఈ మ్యాటు ఇంజనీరింగుశాఖ ఉన్నతాధికారికి తెలియకుండానే జరిగిందా..? తెలిసే జరిగిందా..? అన్న అనుమానాలు రెకేత్తిస్తున్నాయి. గుత్తేదారుని రోడ్డు పనులల్లో ఇంజనీర్లకు లొగుట్టు ఒప్పందం ఏమైన ఉందా..? ఇంజనీర్లే బినామి పనులు ఏమైన చెయిస్తున్నారా..? ఏ ఒప ్పందాలు లేకపోతే భక్తులకు వాడాల్సిన కొబ్బరి పీచు మ్యాటును గుత్తేదారుని పనులకు వాడాల్సిన అవసరం ఏముంది..? అన్న ప్రశ్నలు కొందరి గుత్తేదారుల్లో



చర్చానీయాంశంగా మారాయి. కంచే చేను మేసిందన్న చందం అన్న సామేతలా దేవస్థానం సోమ్మును ఎవరు అప్పగించారన్న విషయంపై ఉన్నతాది కారి విచారణ జరిపితేకాని వాస్తవాలు వెలుగు చూస్తాయి.

**ఈఈ వివరణ:** రోడ్డు కిరింగు పనులకు కొబ్బరి పీచు మ్యాటు గుత్తేదారుడు వాడకంపై శ్రీశైలం దేవస్థానం ఈఈ నరసింహరెడ్డిని ప్రభాతవార్త చరవాణీ ద్వారా వివరణ కొరగా రోడ్డు కిరింగు జరపటానికి పాత పట్టలు వాడటం జరుగుతుందని చెప్పారు. గుత్తేదారుడు కిరింగు పనులకు గోనే సంచులు కాని, వరి గడ్డికాని వాడతారని అన్నారు. క్వాలీటి ఆండ్ క్వాటింటి నిర్ధారన జరిపిన తరువాత బిల్లు చెల్లింపులు చేయడం జరుగుతుందని తెలిపారు.

## చంద్రగ్రహణం కారణంగా..
# 3న ఆలయద్వారాలు మూసివేత

**శ్రీశైలం ప్రాజెక్టు మార్చి 01, ప్రభాతవార్త :** చంద్రగ్రహణం కారణంగా మార్చి 3వ తేదీన ఉదయం గం. 6.00ల నుండి రాత్రి గం. 7.30 ల వరకు శ్రీశైల దేవస్థానం ఆలయ ద్వారాలు మూసివేయబడతాయని శ్రీశైల దేవస్థానం ఈవో ఎం. శ్రీనివాసరావు తెలిపారు. ఈ కారణంగా ఆలయములోని అన్నీ ఆర్జితసేవలు, పరోక్షసేవలు, శ్రీస్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం టికెట్లు పూర్తిగా నిలుపుదల చేయబడతాయని తెలిపారు.

అదే విధగానే సాక్షిగణపతి, హాటకేశ్వరం -ఫాలధార పంచధార ,శిఖరేశ్వరం మొదలైన పరివార ఆలయాల ద్వారాలను కూడా మూసివేయడం జరుగుతుందని అన్నారు. దేవస్థాన దత్తత దేవాలయాలలో కూడా యిదేవిధంగా ఆలయద్వారాలు మూసి వేయబడతాయని చెప్పారు. 3వ తేదీ ఉదయం గం. 3.00లకు ఆలయద్వారాలు తెరచి మంగవాయిద్యాలు, సుప్రభాతసేవ, ప్రాత: కాలపూజలు, మహామంగళహారతులు జరిపించబడుతాయని పేర్కొన్నారు. మహా మంగళహారతులు సమయం నుంచే అనగా గం. 4. 30ల నుంచి గం. 5.30 గంటల వరకు మాత్రమే భక్తులకు శ్రీస్వామివారి అలంకార దర్శనం, అమ్మవారి దర్శనం కల్పించబడుతుందని అన్నారు. అనంతరం ఉదయం గం.6.00లకు శ్రీస్వామిఅమ్మవార్ల ఆలయద్వారాలను మూసివేయబడతాయని తెలిపారు. తిరిగి రాత్రి గం. 7.30లకు ఆలయ ద్వారాలను తెరచి ఆలయశుద్ధి, మంగళ వాయిద్యాలు, సుసాంధ్యం, సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించి రాత్రి గం.9.00లకు శ్రీ స్వామిఅమ్మవార్ల మహామంగళ హారతులు జరిపించబడుతా ఈయనింగ్ తెలిపారు. హామంగళహారతుల సమయం నుంచే అనగా రాత్రి గం.9.00ల



నుండి రాత్రి గం. 10.30ల వరకు భక్తులందరికీ శ్రీ స్వామివారి అలంకార దర్శనం, శ్రీఅమ్మవారి దర్శనం కల్పించబ డతాయని అన్నారు. గ్రహణం కారణంగా మార్చి 3వ తేదీన అన్నప్రసాదవితరణ కూడా నిలుపుదల చేయబడిందని తెలిపారు.

# మహిళల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**- ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**



**పాములపాడు, మార్చి 1, ప్రభాతవార్త ః** పొదుపు మహిళల అభివృదే ్ధ కూటమి ప్రభుత్వ ధ్యేయమని నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. ఆదివారం పాములపాడు గ్రామంలో పిఎంఎఫ్ఎంఈ పథకం ద్వారా లబ్దిదారులు సావిత్రమ్మ, రూప బాయిల అరుకు కాఫీ, ఎగ్‌కార్టులను ఎమ్మెల్యే రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పొదుపు మహిళలు పిండిమిషన్, చిన్న చిన్న ఆహార పదార్థాల తయారీ యూనిట్ కేంద్రాల ద్వారా అభివృద్ధి చెందేందుకు 35 శాతం రాయితీ మహిళలు పొందవచ్చని అసక్తిగల మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో నంద్యాల జిల్లా డిఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్‌రెడ్డి, నందికోట్కూరు టీడీపీ మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రవీంద్రనాథ్‌రెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు తిమ్మారెడ్డి, సీనియర్ నాయకులు హరినాథ్‌రెడ్డి, సొసైటి చైర్మన్ గోవిందు, వివిధ గ్రామాల నాయకులు మధుసూదన్‌రావు, కృష్ణయ్య, ఉపేంద్ర, ఏపీఎం ఉమామహేశ్వరీలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించి మంత్రి బీసీ సతీమణి



**కొలిమిగుండ్ల, మార్చి 1,ప్రభాతవార్తః** మండల పరిధిలోని బెలుం గ్రామానికి చెందిన బంగి వుశేనయ్య గత కొద్దిరోజుల కిందట అనారోగ్యంతో మృతిచెందడం జరిగింది. గ్రామంలో టీడీపీ పార్టీకి సేవలు అందిస్తున్న బంగి వుశేనయ్య మరణించిన కుటుంబాన్ని రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరారెడ్డి బెలుం గ్రామానికి వెళ్లి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్టీ అండదండలు మృతుని కుటుంబానికి ఉంటాయని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు పోతిరెడ్డి రఘునాథ్‌రెడ్డి, ఉగ్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగల శ్రీభ్రమరాంబ మల్లికార్జనస్వామి రథోత్సవం

**నందికొట్కూరు, మార్చి 1,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొణిదేల గ్రామంలో శ్రీమత్కొణిదేల భ్రరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్స వాలలో భాగంగా ఆధివారం స్వామివరి రథోత్సవం అశేష భక్తజనుల మధ్య కన్నుల పండుగలా జరిగింది. ఉదయం నుండి స్వామి వారికి ప్రత్యేక పూజలు, సాయంత్రం స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులు



అత్యంత వైభవంగా అలంకరించిన రథంలో ఆశీనులు కాగా నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య భక్తులు ఓనమశ్శీవాయ అనే పంక్షారి నామం పలుకుతు రథాన్ని ముందుకు కదిలించారు. గ్రామ పురువీధుల గుండా స్వామి తిరుగుతు భక్తులకు దర్శనమి చ్చారు. రథోత్సవం సంధర్భంగా ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి భంధోబస్తు ఏర్పాటు చేశారు. పలువురు నాయకులు, వివిధ గ్రామల ప్రజలు పాల్గొన్నారు..

# మండలంలో రూ.3,88,595ల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి



**పాములపాడు, మార్చి 1, ప్రభాతవార్తః** పాములపాడు మండలంలో ఆదివారం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణి చేశారు. పాములపాడు గ్రామంలో అన్వర్ బాష కుటుంబానికి రూ.1,55,215లు, భానుముక్కల గ్రామంలో ఎం రాజు కుటుంబానికి రూ.38,495లు, వేంపెంటలో పెద్ద సుబ్బమ్మ కుటుంబానికి రూ.1,22,228లు, యర్రగూడురు గ్రామంలో శివుడు కుటుంబానికి రూ.72,651లు చెక్కులను పంపిణి చేశారు. బాధిత కుటుంబాలకు అనారోగ్యంతో ఇబ్బంది కలిగిన కుటుంబాలకు టీడీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని గిత్తా జయసూర్య తెలిపారు. ఈకార్యక్రమంలో వివిధ గ్రామాల టీటీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి కి సమస్యల వినతి పత్రం అందజేసిన ఉపాధ్యాయులు

**బనగానపల్లె మార్చి 1 ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీ ఏ వెంకటేశ్వర్లు పాఠశాలలోని వివిధ సమస్యలను వినతి పత్రంతో రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు ఈ సందర్భంగా ఏ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రధానంగా పిల్లల తాగునీరు అందుబాటులో లేని కారణంగా ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయాలని, పాఠశాల మెయిన్ రోడ్ లో ఉన్నందున ఉదయం సాయంత్రం వాహనాలతో రద్దీగా ఉండడం వల్ల విద్యార్థులు బయటికి వెళ్లేటప్పుడు స్కూల్ కు వచ్చేటప్పుడు ప్రమాదాలకు గురి అవుతున్నారని తెలిపారు. ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్స్ ను



ఏర్పాటు చేయాలని, ప్రతి తరగతి గదిలో ఫ్లోరింగ్ కుంగిపోయిందని పాలిష్ బండల కింద తేళ్లు జెర్రీలు కొన్ని రకాలైన విషపురుగుల వల్ల విద్యార్థులు పలు రకాల ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అలాగే నాడు నేడు (మనబడి మన భవిష్యత్తు) కింద మంజూరై మధ్యలో నిలిచిపోయిన తరగతి గదుల గురించి తరగతి గదిలో సీలింగ్ బాగా లేనందువలన పెచ్చులు ఊడి కింద పడుతున్నందువల్ల ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మరమ్మతుల గురించి వివిధ రకాల సమస్యలను విద్యార్థులుఎదుర్కొంటున్నారని మంత్రి కి తెలిపారు. మంత్రి సమస్యలను సానుకూలంగా స్పందించారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్ సురేష్ రెడ్డి శివకుమార్ మహమ్మద్ రఫీ సిఆర్పి సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు

# రోడ్లు, డ్రైనేజీల కొరత లేకుండా చేస్తాం : ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ

**చాగలమర్రి, మార్చి 1, ప్రభాతవార్త. ః** ఆళ్లగడ్డ తాలూకలో రోడ్లు, డ్రైనేజి కొరత లేకుండా చేస్తామని ఆళ్లగడ్డ శాసన సభ్యులు భూమా అఖీల ప్రియ తెలపారు. ఆదివారం సీసీ రోడ్లు ప్రారంబి చేందుకు వచ్చిన ఎమె ్మల్యేను గజమాలతో స్వాగతం పలికారు. స్థానిక పట్టణంలో కోవెలకుంట్ల స్వామి దర్గా ఎదురుగా పారిశుద్ధ్య కార్మికుల కాలనీలో, గుంతపాలెం వీధిలో, భవానీనగర్, చెంచుపూరి కాలనీల్లో రూ.65 లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ఆమె ప్రారంభించారు. మొదట విడత రూ.2.50 కోట్లు, రెండవ విడత రూ.2.2 కోట్ల నిధులు విడుదల అయిందన్నారు. తాలూక అభివృద్ధి కోసం ఎనలేని కృషిచేస్తామని తెలిపారు. గత ప్రభుత్వంలో మండలానికి సంబంధించిన టీడీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం జరిగిందని వైసీపీ నాయకులు మాకు లోలోపల పనులు జరుగు తున్నాయి తమకేమి కాదులే అంటూ అనుకున్నారేమో 6 నెలలు అగండి తర్వాత మీకే తెలుస్తాదన్నారు. సీసీ రోడ్లు ప్రజలకు చేసే అభివృద్ధి అంతా అయిపోయిన తర్వాత రాజకీయం మొదలుపెడదామన్నారు. ఎన్నికలకు ముందు వైసీపీ నాయకులు మూడు పార్టీలు కలిసి పోటీచేస్తుంటే తాము సింగిల్‌గా పోటీచేస్తున్నామంటూ గంబీరాలు పలికి 11 సింహాలు అసెంబ్లీకి రాకుండా అడవిలో ఉన్నాయో, జైల్లో ఉన్నాయో అర్థం కావడం లేదని యద్దేవా చేశారు.




ఆళ్లగడ్డ అభివృద్ధి చేసి చూపిస్తామని అమరావతి వరకు అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఇచ్చిన 11 సీట్లు ఇప్పుడు అవికూడ వచ్చేవిధంగా లేవన్నారు. పట్టణంలో కూలూరు రస్తా వద్ద జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ నిర్మించి ప్రమాదాలను అరికట్టాలని ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ దృష్టికి ఆ కాలనీ వాసులు తీసుకువచ్చారు. అలాగే నూతనంగా ప్రభుత ్వం ఏర్పాటుచేసిన కాలనీలో తాగునీరు, విద్యుత్, రహదారులు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. అక్కడే ఉన్న పిఆర్ఏఈ తహాశీల్దార్‌లను నూతన కాలనీలో మౌలిక సదుపాయలు అంచనా వేసి నివేదిక తయారుచేసి తనకు ఇవ్వాలని సిఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుపోయి కాలనీ వాసుల సమస్యలు తీరుస్తామన్నారు. ఈకార్య క్రమంలో మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, మాంసాభివృద్ధి కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ ముల్లా అజాముద్దిన్, టీడీపీ నాయకులు కొలిమి ఉశేని, షరిఫ్, పట్టణ అధ్యక్షులు మౌలాలి, జట్టి నాగరాజు, జిల్లా బిసిసెల్ స్పోక్ పర్సన్ చల్లా నాగరాజుయాదవ్, దాదాబిడి బాషా, నూర్ బాషా, రమణారెడ్డి, లక్ష్మీరెడ్డి, జమాల్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినిలకు చట్టాలపై అవగాహన

**: విద్యార్థుల సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురండి : ఆత్మకూరు డి.ఎస్.పి, అర్బన్ సిఐ**

**ఆత్మకూరు మార్చి 1 ప్రభాతవార్త :** తల్లిదండ్రుల ఆశయాల కోసం విద్యార్థులు కష్టపడి చదివి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజనల్ అధికారి ఆర్. రామాంజి నాయక్, ఆత్మకూరు అర్బన్ సీఐ ఓ. మహేశ్వర్ రెడ్డి లు అన్నారు ఆదివారం పట్టణంలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు కల్పించారు ముందుగా పాఠశాల ప్రత్యేక అధికారిని శ్యామలాదేవి డీఎస్పీ సీఐలను మర్యాదపూర్వకంగా పుల పుష్పలతో గౌరవంగా ఆహ్వానం పలికారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో డి.ఎస్.పి, సిఐ మాట్లాడుతూ, నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు విద్యార్థులకు కస్తూర్బా పాఠశాలలో చట్టాలపై అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమని కొనియాడారు చదువుతో బంగారు భవిష్యత్తు ఉంటుందని వివరించారు ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులు కష్టపడి తమ పిల్లల భవిష్యత్తు కోసం పాటుపడుతున్నారని అన్నారు విద్యార్థిని విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలుగా ఉండే వారిపై ప్రత్యేక నిగా ఉంచాలని కొనియాడారు విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని వివరించారు ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న చెడు అలవాట్లకు బానిసలుగా మారకుండా విద్యార్థులు కష్టపడి చదివి తమ భవిష్యత్తులను ఉన్నత స్థాయి శిఖరాలకు చెరుకునే విధంగా ముందుకు వెళ్లాలని చెప్పారు విద్యార్థుల సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే ఆ సమస్యల్ని పోలీసుల దృష్టికి తీసుకొని వస్తే తక్షణమే




పరిష్కార మార్గం చూపిస్తామని అన్నారు ప్రభుత్వం కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు కావలసిన మోలిక సదుపాయలు కల్పించే విధంగా అధికార యంత్రాంగం పనిచేస్తున్నారని తెలిపారు ఈ సమావేశంలో కస్తూర్బా పాఠశాల సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పేద ముస్లీంలకు అండగా నిలువడం అభినందనీయం

**- ఎన్ఎండి ఫిరోజ్**

**నంద్యాల, మార్చి1, ప్రభాతవార్త ప్రతినిధిః** పేదవారు కూడ రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలనే సద్దుదేశంతో నంద్యాల జమీయతే ఉలేమా హింద్ మరియు నంద్యాల జిల్లా ఇమాముల సంఘం ఆధ్వర్యంలో చేపటి ్టన రంజాన్ ఈద్ కిట్ల పంపిణి కార్యక్రమం ఆదివారం నంద్యాలలో ఘనంగా నిర్వహించారు. నుబే ఆంధ్ర, తెలంగాణ సదర్ హజరత్ మౌలానా ముఫ్తీ గయాసుద్దీన్ సాహెబ్ రెహ్మానీ వ ఖాస్మీ దామత్ బర్కాతుహుం సబే ఆంధ్ర, తెలంగాణ జనరల్ సెక్రెటరీ హజరత్ మౌలానా ముఫ్తీ మోహమూద్ జూబేర్ ఖాస్మీ దామత్ బర్కాతుహుం వారి యొక్క మార్గదర్శకత్వం లో నంద్యాల కబ్రా మసీదు నందు జిల్లా ఇమాముల సంఘం మరియు జమియతే ఉలేమా హింద్ అధ్యక్షులు మౌలానా అంజద్ బాషా అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రానికి టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫీరోజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన పేద కుటుంబాలకు



150 రంజాన్ కిట్లను పంపిణి చేశారు. పవిత్ర రంజాన్ మాసంలో పేదలకు తోడ్పాటు అందించడం గొప్పవిషయమని ఫీరోజ్ కొనియాడారు. ప్రతి పేద ముస్లీం సోదరుడు పండుగపూట ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో ఈకిట్లను అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో జమీయతే ఉలేమా హింద్ ప్రతినిధులు అబుబకర్ సిద్దిఖీ సాహెబ్, మౌలాన మోహబూబ్ బాషా సాహెబ్, మౌల్వి అబ్దుల్ రావుఫ్ సాహెబ్, హాఫీజ్ అబ్దుల్ సలాం సాహెబ్, హాజీ ఇలియాస్ సాహెబ్, చాబూల్, హాఫీజ్ అబ్దుల్ రెహమాన్, హాఫీజ్ అబ్దుల్ రజాక్, అబ్దుల్ రెహమాన్, హాఫీజ్ ఖాజా, మౌలాన జబివుల్లా, అబ్దుల్ కలాం, అబ్దుల్ మజీద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌కు ప్రజల సహాకారం కీలకం

**- కర్నూలు ఆర్వో, కమిషనర్ పి విశ్వనాథ్**



**కర్నూలు మున్సిపల్, మార్చి 1, ప్రభాతవార్త. ః** ఓటర్ల జాబిత ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు నియోజకవర్గ ప్రజలు స్వచ్ఛదంగా సహకరించాలని, ప్రజల పాత్రే కీలకమని కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్ అన్నారు. ఆదివారం ఆయన ఏ క్యాంపు మాంటిస్సొరి స్కూల్, కలెక్టరేట్ వెనక ఇందిరాగాంధీ స్మారక మున్సిపల్ పాఠశాలలో నిర్వహించిన ఎస్ఐఆర్ స్పెషల్ క్యాంపెయిన్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రజాస్వామ్యానికి పునాది వంటిందని అర్హులైన ప్రతిపౌరుడు ఓటరుకు విలువ పెంచాలనే ఉద్దేశంతో కేంద్ర ఎన్నికల సంఘం ఎస్ఐఆర్‌కు శ్రీకారం చుట్టిందన్నారు. 18 సంవత ్సరాలు పూర్తిచేసుకున్న యువత తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, పేర్లలో పొరపాట్లు ఉంటే సవరణ చేసుకునే అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఓటర్ల జాబితా శుద్ధి ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో తహాశీల్దార్ రవికుమార్, డిప్యూటి తహాశీల్దార్ ధనుంజయ్, ఎస్ఈ రమణమూర్తి, సూపరింటెండెంట్ మంజూర్ బాషా, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# నాటుసారా తయారీపై ఉక్కుపాదం మోపుతాం

**- వన్‌టౌన్ సీఐ చంద్రశేఖర్**

**- రణమండల కొండల్లో నాటుసారా స్థావరాలపై దాడులు**

**- 1800 లీటర్ల బెల్లంఊట ధ్వంసం**



**ఆదోనిటౌన్, మార్చి 01, ప్రభాతవార్త;** నాటుసారా తయారీపై ఉక్కుపాదం మోపుతామని వన్‌టౌన్ సీఐ చంద్రశేఖర్ హెచ్చరించారు. ఆదోని పట్టణ సమీపంలోని రణమండల కొండల వెనుక భాగంలో నాటుసారా తయారీ కేంద్రాలపై ఆదివారం వన్‌టౌన్ పోలీసులు దాడులు చేపట్టారు. వన్ టౌన్ సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు కలిసి సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల్లో నాటుసారా తయారీకి సిద్ధంగా ఉంచిన 8 డ్రమ్ములు, 20 కుండలను గుర్తించారు. వీటిలో ఉన్న సుమారు 1800 లీటర్ల బెల్లం ఊటను పోలీసులు పారబోశారు. ఈ అక్రమ కార్యకలాపలకు పాల్పడుతున్న వారిపై కేసులు నమోదు ేపేసినట్లు చెప్పారు. నాటుసారా తయారీపై ఉక్కుపాదం మోపుతామన్నారు. ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని సీఐ హెచ్చరించారు.

# లారీనీ వెనక నుండి ఢీకొట్టిన ప్రైవేట్ అంబులెన్స్

**- ఒకరు మృతి ఇద్దరికి గాయాలు**




**ఆళ్లగడ్డ, మార్చి 1, ప్రభాతవార్త. ః** కర్నూలు చిత్తూరు జాతీయ రహదారిలో ఆళ్లగడ్డ ఫ్లైఓవర్‌పై ఆదివారం వేకువజామున రోడ్డు



ప్రమాదం జరిగింది. నంద్యాల గుర్రాలపేటకు చెందిన షేక్ చాంద్ బాష (షెంట్‌ను) నంద్యాల నుండి చింతామణికి ప్రైవేట్ అంబులెన్స్‌లో తీసుకెళ్తుండగా ఆళ్లగడ్డ ఫ్లైఓవర్‌పై లింగందిన్నె రోడ్డు వద్ద అంబులెన్స్ ముందుగా వెళ్తున్న లారీని వెనక నుండి బలంగా ఢీకొట్టడంతో ఈప్రమాదం జరిగింది. అంబులెన్స్ ముందుగా భాగం నుజ ్జ నుజ్జు అయింది సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనస్థలానికి చేరుకొని క్షతగాత్రులను ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ నంద్యాల నడిగడ్డకు చెందిన ఖాజామోహిద్దిన్ (40) మృతిచెందారు. షేక్ షబ్బీర్ (42) పెంషెట్ చాంద్ బాషను మెరుగైన చికిత్స కోసం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# నేడు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

**కర్నూలు మున్సిపల్, మార్చి 1, ప్రభాతవార్తః** కర్నూలు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమం సోమవారం ఉదయం 11 గంటలకు స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి విశ్వనాథ్ ఆదివారం తెలిపారు. కార్యక్రమానికి నగరపాలక చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరవుతారని కాలనీల్లో మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగలు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖీతపూర్వకంగా సమర్పించవచ్చన్నారు. ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగా హెచ్‌టీటీపిఎస్.//.మీకోసం. ఏపీ. జివోవి.ఇన్ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ తెలిపారు.

# మండల టీడీపీలో పదవుల పండగా

**గోనెగండ్ల, మార్చి, 1,ప్రభాతవార్త :** గోనెగండ్ల మండలంలో గ్రామాలలో టీడీపీని బలోపేతం చేయడంలో బాగంగా అనుబంద కమిటీలను స్థానిక ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి ప్రకటించారు. కార్యకర్తలను ఏకతాటిపై తీసుకు వచ్చేందుకు ఈ కమిటీలు ఎంతో ఉపయోగ పడతాయని నాయకులు తెలుపుతున్నారు. మండల తెలుగు యువత అధ్యక్షుడిగా ఐరన్‌బండ గ్రామానికి చెందిన ముల్ల బాషాను ఎంపిక చేశారు. అలాగే ఉపాధ్యక్షుడిగా పెద్దనేలటూరు బసవరాజ్, బొగ్గ రమేష్, ప్రధాన కార్యదర్శిగా చిన్ననేలటూరు బోయ హరికృష్ణ, బీసీ సెల్ అధ్యక్షుడిగా గోనెగండ్ల నడిపి రంగముని, ఉపాధ్యక్షుడిగా కులుమాల రాముడు, ఐ టీడీపీ మండల అధ్యక్షుడిగా రాంపురం రఫీక్, మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా గోనెగండ్ల ఎస్ షేక్షావలి, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా పెద్దనేలటూరు ఎర్రన్న, ఉపాధ్యక్షుడిగా గోనెగండ్ల పూజారి చంద్రశేఖర్, తెలుగు మహిళా అధ్యక్షురాలు పెద్దనేలటూరు చాకలి శివపార్వతి, ఉపాధ్యక్షురాలిగా గోనెగండ్ల హసీనాను ఎంపిక చేశారు. టీడీపీ పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని అనుబంద సభ్యులు తెలిపారు.



